


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 | సంచిక : 358 | పేజీలు : 8+8 | ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి | మంగళవారం 12 ఆగస్టు 2025

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda

## సీఎల్పీ లీడర్‌గా ఉన్నందుకు
# సీఎం పదవి ఆశించా..

### ముఖ్యమంత్రి పదవిపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆసక్తికర వ్యాఖ్యలు

- సీఎల్పీగా ఉన్న తాను సీఎం పదవిని ఆశించానన్న భట్టి
- డిప్యూటీ సీఎం పదవితో సంతోషంగా ఉన్నానని వెల్లడి
- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని మాట ఇచ్చింది నిజమేనన్న భట్టి



హైదరాబాద్ పెన్ పవర్:తాను ముఖ్యమంత్రి పదవిని ఆశించిన మాట నిజమే నని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క అన్నారు. సీఎల్పీ లీడర్ గా ఉన్న తాను సీఎం పదవిని ఆశించానని చెప్పారు. కానీ, పార్టీ హైకమాండ్ తనకు డిప్యూటీ సీఎం పదవి ఇచ్చిందని... ఈ పదవితో తాను సంతోషంగానే ఉన్నానని తెలిపారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చిన మాట కూడా వాస్తవమేనని భట్టి చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుందని... కాంగ్రెస్ దరిదాపుల్లోకి కూడా బీజేపీ, బీఆర్ఎస్ లు రాలేవని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ నేతల మధ్య సఖ్యత లేదనే వార్తలపై ఆయన స్పందిస్తూ... పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, రేణుకా చౌదరిలతో తనకు ఎలాంటి విభేదాలు లేవని చెప్పారు. గోదావరి–బనకచర్ల ప్రాజెక్టుకు ఎలా కట్టాలో ఏపీ ప్రభుత్వానికి తెలిస్తే... ఆ ప్రాజెక్టును ఎలా ఆపాలో తమకు తెలుసని భట్టి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై నివేదికను అసెంబ్లీలో పెడతామని... అవినీతికి పాల్పడిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో అసెంబ్లీ నిర్ణయిస్తుందని చెప్పారు.

## టాలీవుడ్‌లో ఆగిన సినిమా షూటింగులు..
# ప్రభుత్వానికి చేరిన వివాదం

- వేతనాల పెంపు డిమాండ్‌తో సినీ కార్మికుల సమ్మె
- నిలిచిపోయిన తెలుగు సినిమా షూటింగులు
- రంగంలోకి దిగిన తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- చర్చల ద్వారా సహేతుకమైన పరిష్కారం కనుగొనాలని మంత్రి సూచన
- 30 శాతం పెంపు చిన్న సినిమాలకు భారమంటున్న నిర్మాతలు



హైదరాబాద్ పెన్ పవర్:తెలుగు చిత్ర పరిశ్రమలో కార్మికుల వేతనాల పెంపు వివాదం తీవ్రరూపం దాల్చింది. షూటింగులు నిలిచిపోవడంతో ఏర్పడిన సంక్షోభాన్ని పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం చొరవ తీసుకుంది. సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ విషయంపై దృష్టి సారించి, నిర్మాతల ప్రతినిధులతో చర్చలు జరిపారు. తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (TFIEF) 30 శాతం వేతనాల పెంపు డిమాండ్‌తో సమ్మెకు దిగడంతో గత కొన్ని రోజులుగా సినిమా చిత్రీకరణలు పూర్తిగా ఆగిపోయాయి. ఈ నేపథ్యంలో, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు, ప్రముఖ నిర్మాత జెమిని కిరణ్, సుప్రియ, రాష్ట్ర హోం శాఖ కార్యదర్శి రవి గుప్తా తదితరులు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో హైదరాబాద్‌లో సమావేశమయ్యారు. సమ్మెకు దారితీసిన పరిస్థితులను, పరిశ్రమ ఎదుర్కొంటున్న ఇబ్బందులను వారు మంత్రికి వివరించారు. కార్మికుల జీవన వ్యయాన్ని

వివరాలు 2లో..



## మోదీ ఓట్ల దొంగ కాబట్టే
# మౌనంగా ఉన్నారు

- ఓట్ చోర్ క్యాంపెయిన్ ను ప్రతి ఇంటికి చేరుస్తామన్న షర్మిల
- నకిలీ ఓటర్ల జాబితా ఎందుకు తారుమారయిందని ప్రశ్న
- బీజేపీ చేతిలో ఈసీ కీలుబొమ్మగా మారిందని విమర్శ

హైదరాబాద్ పెన్ పవర్:బీజేపీ, ఈసీకి వ్యతిరేకంగా'ఓట్ చోర్ క్యాంపె యిన్'ను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఏపీలో సైతం ఈ కార్యక్రమాన్ని ప్రతి గడపకు చేరుస్తామని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తెలిపారు. ఓట్ల దొంగ మోదీ తీరును,

వివరాలు 2లో..



## రాహుల్ గాంధీ చేసిన
# ఆరోపణలపై దర్యాప్తు జరపాలి

- బీజేపీ, ఈసీ నేరపూరిత మోసాలకు పాల్పడ్డాయన్న స్టాలిన్
- ఈసీని బీజేపీ రిగ్గింగ్ యంత్రంగా మార్చిందని మండిపాటు
- ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుంటే చూస్తూ ఊరుకోలేమని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:బీజేపీ, ఎలక్షన్ కమిషన్ కలిసి నేరపూరిత మోసాలకు పాల్పడ్డాయంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలకు తమిళనాడు

వివరాలు 2లో..

## రాహుల్ గాంధీ అరెస్ట్..
# ఢిల్లీలో హైటెన్షన్

- ఈసీ కార్యాలయానికి కూటమి ఎంపీల ర్యాలీ
- అడ్డుకున్న పోలీసులు.. ఖర్గే, అఖిలేశ్ యాదవ్ సహా పలువురి అరెస్ట్
- ప్రత్యేక బస్సుల్లో పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు



హైదరాబాద్ పెన్ పవర్:పార్లమెంట్ భవనం నుంచి ఎన్నికల సంఘం కార్యాలయాని కి ర్యాలీగా బయ లుదేరిన కూటమి ఎంపీలను పోలీసులు అడ్డుకున్నారు. లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే,

వివరాలు 2లో..

## హైడ్రాలో పనిచేసే ఎవరి
# జీతాలూ తగ్గించం..




హైదరాబాద్ పెన్ పవర్:హైడ్రాబాద్ లో విధులు నిర్వహిస్తున్న హైడ్రా మార్షల్స్ తమ జీతాల విషయంలో డిమాండ్లు చేసిన క్రమంలో కమిషనర్ రంగనాథ్ వారితో సంప్రదింపులు జరిపా రు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు .హైడ్రాలో పనిచేసే ఎవరి జీతాలూ తగ్గించ కుండా ఉండేలా చర్యలు తీసుకుంటామని

వివరాలు 2లో..

## 60 ఏళ్ల ఆదాయపు పన్ను చట్టానికి స్వస్తి..
# లోక్‌సభలో కొత్త బిల్లు పాస్



- ప్రతిపక్షాల తీవ్ర నిరసనల మధ్య లోక్‌సభలో రెండు కీలక ఆర్థిక బిల్లులు పాస్
- మూజువాణి ఓటుతో ఆదాయపు పన్ను బిల్లు, పన్నుల చట్టాల సవరణ బిల్లుకు ఆమోదం
- ఆరు దశాబ్దాల నాటి 1961 ఆదాయపు పన్ను చట్టం స్థానంలో కొత్త చట్టం
- ఎన్నికల జాబితాల ప్రత్యేక సవరణను వ్యతిరేకిస్తూ విపక్షాల ఆందోళన
- సౌదీ అరేబియా పెట్టుబడులకు పన్ను మినహాయింపులు కల్పించే సవరణలు
- వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్న కొత్త ఆదాయపు పన్ను చట్టం

వివరాలు 2లో..

## మా హయాంలో చేసిన అప్పులపై
# రేవంత్ చెబుతున్నవన్నీ అబద్ధాలే

- కేసీఆర్ ప్రభుత్వం 8 లక్షల కోట్ల అప్పు చేసిందన్న సీఎం రేవంత్ రెడ్డి
- తాజాగా కేంద్ర ప్రభుత్వం గట్టి సమాధానం ఇచ్చిందన్న కేటీఆర్
- కేవలం 3.5 లక్షల కోట్లు మాత్రమే తమ హయాంలో చేసిన అప్పులంటూ వివరణ
- ఈ నిజాన్ని స్వయంగా కేంద్ర ప్రభుత్వమే అంగీకరించిందని వెల్లడి

హైదరాబాద్ పెన్ పవర్: కేసీఆర్ ప్రభుత్వం 8 లక్షల కోట్ల అప్పు చేసిందన్న సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర ప్రభుత్వం గట్టి సమాధానం ఇచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీలు రోపిస్తున్నట్టుగా తమ హయాంలో

వివరాలు 2లో..



## రాష్ట్రవ్యాప్తంగా 17 లక్షల ఇందిరమ్మ ఇళ్ళు
# నిర్మించాలన్నదే ప్రభుత్వ సంకల్పం



హైదరాబాద్ పెన్ పవర్:సోమవారం ( ఆగస్టు 11 ) నాగర్ కర్నూల్ జిల్లా అచంపేట మండలంలో అంబెడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని.. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు మంత్రి వివేక్ వెంకటస్వామి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు మంత్రి వివేక్. రాష్ట్రవ్యాప్తంగా 17 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని... అంబేద్కర్ ని రోల్ మోడల్ తీసుకొని మన హక్కుల కోసం పోరాడాలని అన్నారు .

వివరాలు 2లో..

## రేవంత్ రెడ్డికి తెలంగాణ
# హైకోర్టులో ఊరట




- ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసు
- 2019 అక్టోబర్ లో సూర్యాపేట జిల్లాలో రేవంత్ పై కేసు నమోదు
- కేసును కొట్టివేస్తూ తీర్పును వెలువరించిన హైకోర్టు

హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. 2019 అక్టోబర్ లో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి పరిధిలో ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిం చారంటూ రేవంత్ పై పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే, ఆ కేసును కొట్టివేయాలని రేవంత్ రెడ్డి క్వాష్ పిటిషన్

వివరాలు 2లో..

## రాహుల్‌కు నోటీసులా?
# వాళ్లెవరు?

### ఈసీపై డీకే శివకుమార్ ఫైర్

- ఓట్ల మోసం ఆరోపణలపై రాహుల్ గాంధీకి కర్ణాటక ఈసీ నోటీసులు
- రాహుల్‌కు నోటీసులిచ్చే అధికారం ఎన్నికల సంఘానికి లేదన్న డీకే శివకుమార్
- అవసరమైతే మేమే ఈసీకి నోటీసులు ఇస్తామంటూ డీకే హెచ్చరిక
- షకున్ రాణి అనే మహిళ రెండుసార్లు ఓటేశారని రాహుల్ ఆరోపణ
- ఆరోపణలపై ఆధారాలు సమర్పించాలని రాహుల్‌ను కోరిన ఎన్నికల అధికారి

వివరాలు 2లో..



# వీధుల్లో కుక్కలు వద్దు.. వెంటనే తరలించండి

## సుప్రీంకోర్టు సంచలన ఆదేశాలు



హైదరాబాద్ పెన్ పవర్:వీధి కుక్కల బెడదపై సుప్రీం కోర్టు సంచలన ఆదేశాలు జారీ చేసింది. ఢిల్లీ–ఎన్‌సీఆర్ పరిధిలోని నివాస ప్రాంతాల నుంచి వీధి కుక్కలన్నింటినీ వెంటనే పట్టుకుని, ప్రత్యేక షెల్టర్లకు

వివరాలు 2లో..

- ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో వీధి కుక్కల తరలింపునకు సుప్రీం ఆదేశం
- అడ్డుకునే వారిపై కఠిన చర్యలని హెచ్చరిక
- నివాస ప్రాంతాలను కుక్కలు లేకుండా చేయాలని స్పష్టీకరణ
- తరలింపును ఆపేందుకు దత్తతలకు అనుమతి లేదు
- షెల్టర్ల నుంచి కుక్కలను తిరిగి వదలొద్దని హుకుం
- పెరిగిపోతున్న కుక్కకాటు, రేబిస్ మరణాలపై ఆందోళన




## రోజా చుట్టు బిగుసుకుంటున్న ఉచ్చు.. ముహూర్తం డిసైడ్ అయినట్లేనా?

మాజీ మంత్రి ఆర్కే రోజా అరెస్ట్ కు రంగం సిద్ధమయినట్లు ప్రచారం ఊపందుకుంది. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో పెద్దయెత్తున అవినీతి జరిగిందని కూటమి ప్రభుత్వం నియమించిన విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ నివేదికను ఈరోజు, రేపట్లో సమర్పించనుంది. ఈ నివేదిక తర్వాత ఆర్కే రోజాను అరెస్ట్ చేయడం ఖాయమని అంటున్నారు. ఇటీవల ఆర్కే రోజా రాజకీయంగా యాక్టివ్ అయ్యారు. ఆమె కూటమి ప్రభుత్వంపై పెద్దయెత్తున విమర్శలు చేస్తున్నారు. దీంతో ఆర్కే రోజా నేతృత్వంలో జరిగిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో నివేదిక అందిన తర్వాత యాక్షన్ తీసుకుంటారని అటున్నారు. అది ఎప్పుడన్నది చెప్పకపోయినా వంద కోట్లకు పైగానే ఈ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో అవినీతి జరిగిందిని విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ అధికారులు తేల్చినట్లు తెలిసింది.

### టీడీపీ నుంచి...

తెలుగుశం పార్టీలో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆర్కే రోజా తర్వాత వైసీపీలో చేరారు. నగరి నియోజకవర్గంలో రెండు సార్లు విజయం సాధించారు. మూడోసారి మాత్రం 2024 ఎన్నికల్లో గాలి భాను ప్రకాష్ చేతిలో ఓటమి పాలయ్యారు. ఇటీవల కాలంలో కొన్ని బుల్లి తెర షోలలో కూడా ఆర్కే రోజా పాల్గొంటున్నారు. ఇదే సమయంలో వైసీపీకి వాయిస్ గా మారి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ లపై ఆర్కే రోజా తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నారు. దీంతో ఆర్కే రోజా లోకేశ్ రెడ్ బుక్ లో మొదటి పేజీలోనే పేరుందన్న టాక్ రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది. దీంతో రోజా చుట్టూ ఉచ్చు బిగుసుకుంటున్నట్లు కనిపిస్తుంది.

### ఫిర్యాదులు అందడంతో...

ఆర్కే రోజా వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు తొలి రెండున్నరేళ్లు ఏపీఐఐసీ కార్పొరేషన్ ఛైర్మన్ గా పనిచేసి తర్వాత టూరిజం, క్రీడల శాఖ మంత్రిగా పదవి బాద్యతలను చేపట్టారు. మంత్రిగా ఉన్న సమయంలో ఆడుదాం ఆంధ్ర పేరిట వైసీపీ ప్రభుత్వ హయంలో రాష్ట్రమంతటా క్రీడా సంబరాలను నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భారీగా నిధులు దుర్వినియోగం అయ్యాయని టీడీపీ నేతలు ఆరోపించారు. ఆడుదాం ఆంధ్రపేరిట వంద కోట్ల రూపాయల స్కామ్ జరిగిందని టీడీపీ నేతలు సీఐడీ అధికారులకు ఫిర్యాదు కూడా చేశారు కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే పాత్యా సంఘం, కబడ్డీ అసోసియేషన్ లు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై సీఐడీకి ఫిర్యాదు చేశాయి.

### చేతివాటం ప్రదర్శించారంటూ...

ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో వంద కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని వారు ఆరోపించారు. విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ కూడా అదే తేల్చినట్లు తెలిసింది. ఆడుదాం ఆంధ్ర కేసులో బైరెడ్డి సిద్ధార్థరెడ్డి పేరు కూడా వినపడింది. పెద్దయెత్తున అవినీతి జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు గత కొన్నాళ్లుగా విచారణ చేసి దీనికి సంబంధించిన ఆధారాలను సేకరించారు. కేవలం వైసీపీకి చెందిన వారికే బహుమతులను అందచేశారని, అలాగే నిధులను ఖర్చు చేయడంలోనూ చేతివాటాన్ని ప్రదర్శించారని విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ విచారణలో వెల్లడయినట్లు తెలిసింది. దీంతో ఆర్కే రోజాను అరెస్ట్ చేస్తారన్న ప్రచారం జరుగుతుంది.

## మోదీ ఓట్ల దొంగ కాబట్టే మౌనంగా ఉన్నారు

- మొదటి పేజి తరువాయి

బీజేపీ కోసం అధికార దుర్వినియోగం చేసిన ఎన్నికల కమిషన్ వైఖరిని ఎండగడతామని చెప్పారు. ప్రజాస్వామ్యమే ఈసీకి ముఖ్యమని భావిస్తే... రాహుల్ గాంధీ లేవనెత్తిన సందేహాలకు బదులివ్వాలని డిమాండ్ చేశారు.

నకిలీ ఓటర్ల జాబితా ఎందుకు తారుమారయిందని షర్మిల ప్రశ్నించారు. డిజిటల్ ఓటర్ జాబితాను ఎందుకు ఇవ్వడం లేదని మండిపడ్డారు. ప్రతిపక్ష నేతలను ఎందుకు బెదిరిస్తున్నారని ప్రశ్నించారు. బీజేపీకి ఎన్నికల సంఘం ఏజెంట్ గా మారిందా? అని నిలదీశారు. దొడ్డిదారిలో గెలుపు కోసం ఎన్నికల కమిషన్ నే బీజేపీ కలుషితం చేసిందని షర్మిల మండిపడ్డారు. స్వతంత్ర వ్యవస్థ అయిన ఈసీ బీజేపీ చేతిలో కీలుబొమ్మగా మారిందని, ఆర్ఎస్ఎస్ లాంటి అనుబంధ సంస్థల జాబితాలో చేరిందని విమర్శించారు. మోదీ ఓట్ల దొంగ కాబట్టే మౌనంగా ఉంటున్నారని అన్నారు.

## రాహుల్ గాంధీ అరెస్ట్.. ఢిల్లీలో హైటెన్షన్

- మొదటి పేజి తరువాయి

సమాజ్ వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ సహా పలువురు కీలక నేతలను అరెస్టు చేశారు. ప్రత్యేక బస్సుల్లో వారిని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ అరెస్టుల నేపథ్యంలో ఢిల్లీలో హైటెన్షన్ నెలకొంది.లోక్ సభ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఇండియా కూటమి నేతలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఈ అవకతవకలపై చర్యలు తీసుకోవాలంటూ ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘంపై ఒత్తిడి పెంచేందుకు ఈ రోజు విపక్ష కూటమి ఎంపీలంతా ర్యాలీ చేపట్టారు. పార్లమెంట్ నుంచి ఎన్నికల సంఘం కార్యాలయానికి మార్చ్ నిర్వహించేందుకు తలపెట్టగా అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకున్నారు.సంసద్ మార్గ్‌ను బ్లాక్ చేశారు. భేటీకి 30 మందికి అనుమతిస్తామని ఎన్నికల సంఘం ప్రకటించగా.. అందరం కలిసే వెళతామని ఇండియా కూటమి ఎంపీలు పట్టుబట్టారు. పోలీసులు అడ్డుగా పెట్టిన బారికేడ్లు ఎక్కి అవతలకు దూకి రోడ్డుపై బైఠాయించారు. దీంతో ఇండియా కూటమి ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా 17 లక్షల ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించాలన్నదే ప్రభుత్వ సంకల్పం

- మొదటి పేజి తరువాయి

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగాన్ని మనం కాపాడుకోవాలని..రాజ్యాంగం ద్వారానే దేశం ఆర్థికంగా ముందుకు వెళ్తోందని అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే రాహుల్ గాంధీ ఎలక్షన్లలో బీజేపీ పై పోరాటం చేస్తున్నారని అన్నారు.

%ూూూ =జూాణ% : హైడ్రాలో పనిచేసే ఎవరి జీతాలూ తగ్గించం..

ఆర్థిక పరమైన ఇబ్బందులున్నా రాష్ట్ర ప్రభుత్వం దళితులకు, బీసీలకు అందరికీ మేలు చేస్తోందని అన్నారు మంత్రి వివేక్. నిరుపేద విద్యార్థులు చదువుకునే గవర్నమెంట్ స్కూళ్లలో విద్యా వ్యవస్థను పటిష్టం చేసేటందుకు సీఎం రేవంత్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని... ఇందులో భాగంగా 10 వేల టీచర్ల ఉద్యోగాలు భర్తీ చేసారని అన్నారు మంత్రి వివేక్.

ఇందిరాగాంధీ వల్లనే నాడు పేదలకు అసైన్డ్ భూముల పట్టాలు ఇచ్చారని... మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు.

## టాలీవుడ్‌లో ఆగిన సినిమా షూటింగులు.. ప్రభుత్వానికి చేరిన వివాదం

- మొదటి పేజి తరువాయి

అర్థం చేసుకున్నామని, అయితే చర్చల ద్వారా సహేతుకమైన పరిష్కారం కనుగొనాలని మంత్రి సూచించారు.

జీవన వ్యయం పెరిగినందున తమ వేతనాలను 30 శాతం పెంచాలని ఫెడరేషన్ డిమాండ్ చేస్తుండగా, ఈ ప్రతిపాదన చిన్న, మధ్య తరహా చిత్రాలకు తీవ్ర భారంగా మారుతుందని నిర్మాతలు వాదిస్తున్నారు. థియేటర్లకు ప్రేక్షకుల రాక తగ్గడం, ఓటీటీ డీల్స్ బలహీనపడటం వంటి కారణాలను వారు ముందుకు తెస్తున్నారు. ప్రస్తుతం ఇరు పక్షాల మధ్య చర్చలు కొనసాగుతుండటంతో,

ఈ సమ్మెకు త్వరలోనే ఒక పరిష్కారం లభిస్తుందని పరిశ్రమ వర్గాలు ఆశిస్తున్నాయి.

# 60 ఏళ్ల ఆదాయపు పన్ను చట్టానికి స్వస్తి.. లోక్‌సభలో కొత్త బిల్లు పాస్

ప్రతిపక్ష సభ్యుల తీవ్ర నిరసనలు, నినాదాల మధ్యే కేంద్ర ప్రభుత్వం రెండు కీలక ఆర్థిక బిల్లులను లోక్‌సభలో ఆమోదింపజేసుకుంది. సోమవారం సభలో తీవ్ర గందరగోళం నెలకొన్నప్పటికీ, ఆదాయపు పన్ను బిల్లు–2025, పన్నుల చట్టాల (సవరణ) బిల్లు–2025 మూజువాణి ఓటుతో ఆమోదం పొందాయి. ఎన్నికల జాబితాల ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వ్యతిరేకిస్తూ విపక్షాలు ఆందోళనకు దిగాయి.సోమవారం సాయంత్రం 4 గంటలకు సభ ప్రారంభమైన వెంటనే, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ రెండు బిల్లులను ప్రవేశపెట్టారు. అదే సమయంలో ప్రతిపక్ష సభ్యులు "ఓట్ల దొంగతనం ఆపండి", "ఎస్ఐఆర్ వాపస్ తీసుకోండి" అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ గందరగోళం నడుమనే స్పీకర్ స్థానంలో ఉన్న సంధ్యా రాయ్ బిల్లులపై ఓటింగ్ ప్రక్రియను పూర్తి చేశారు.

**60 ఏళ్ల చట్టం స్థానంలో కొత్త బిల్లు**

కొత్తగా ఆమోదం పొందిన ఆదాయపు పన్ను బిల్లు, 2025, గత ఆరు దశాబ్దాలుగా అమల్లో ఉన్న 1961 నాటి చట్టం స్థానంలోకి రానుంది. బీజేపీ ఎంపీ బైజయంత్ పండా నేతృత్వంలోని పార్లమెంటరీ సెలెక్ట్ కమిటీ చేసిన 285 సిఫార్సులను ఈ కొత్త బిల్లులో పొందుపరిచారు. ఈ బిల్లు ద్వారా పన్నుల భాషను సరళతరం చేయడం, మినహాయింపులపై స్పష్టత ఇవ్వడం, గృహ రుణంపై వడ్డీ, ప్రామాణిక తగ్గింపులు వంటి విషయాల్లో ఉన్న సందిగ్ధతలను తొలగించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కొత్త చట్టం 2026 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తుందని ప్రభుత్వం ప్రకటించింది.

**పన్నుల చట్టాల సవరణ బిల్లులో కీలక మార్పులు**

దీంతో పాటు ఆమోదం పొందిన పన్నుల చట్టాల (సవరణ) బిల్లు ద్వారా పలు సంస్కరణలు చేపట్టారు. యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ (యూపీఎస్) చందాదారులకు కూడా న్యూ పెన్షన్ స్కీమ్ (ఎన్‌పీఎస్) తరహాలోనే పన్ను మినహాయింపులు వర్తింపజేయనున్నారు. అలాగే, భారత్‌లో పెట్టుబడులు పెట్టే సౌదీ అరేబియాకు చెందిన పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్‌కు ప్రత్యక్ష పన్నుల నుంచి ఉపశమనం కల్పించారు. ఆదాయపు పన్ను సోదాల కేసుల్లో బ్లాక్ అసెస్‌మెంట్‌కు సంబంధించిన నిబంధనలను కూడా ఈ బిల్లు ద్వారా క్రమబద్ధీకరించారు.

బిల్లుల ఆమోదం అనంతరం కూడా ప్రతిపక్షాల ఆందోళనలు కొనసాగడంతో సభను మంగళవారానికి వాయిదా వేశారు. మరోవైపు, యువతలో అధికమవుతున్న మొబైల్ ఫోన్ల వాడకం, ఇంటర్నెట్‌లో అశ్లీల సమాచారం వంటి అంశాలపై చర్చల అనంతరం రాజ్యసభ కూడా వాయిదా పడింది.

## మా హయాంలో చేసిన అప్పులపై రేవంత్ చెబుతున్నవన్నీ అబద్ధాలే

- మొదటి పేజి తరువాయి

రాష్ట్ర అప్పు 8 లక్షల కోట్లు కాదని, కేవలం 3.5 లక్షల కోట్లు మాత్రమే అన్న నిజాన్ని స్వయంగా కేంద్ర ప్రభుత్వమే అంగీకరించిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల విషయంలో రేవంత్ రెడ్డి అండ్ గ్యాంగ్ చేసిన ఆరోపణలు పచ్చి అబద్ధాలన్న సంగతి పార్లమెంట్‌లో ఈ రోజు నిరూపించబడిందని తెలిపారు. గత ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని దిగజార్చడానికి రూ. 8 లక్షల కోట్ల అప్పులంటూ నిరాధార ప్రచారానికి దిగిన రేవంత్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నేతలు ఇప్పుడు ముఖం ఎక్కడ పెట్టుకుంటారని కేటీఆర్ నిలదీశారు. తాము అధికారం నుంచి దిగిపోయిన తర్వాత అంటే 2024 మార్చి 31 నాటికి తెలంగాణ ప్రభుత్వ అప్పు రూ. 3,50,520.39 కోట్లు మాత్రమేనని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడూ అనవసరంగా అప్పులు చేయలేదని కేటీఆర్ అన్నారు. సంక్షేమ పథకాలకే కాకుండా, భవిష్యత్ తరాలకు ఉపయోగపడే ఆస్తుల సృష్టి కోసమే తెచ్చిన అప్పులను ఉపయోగించిందన్నారు.

మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు వివిధ మౌలిక సదుపాయాల

కల్పన కోసం ఆ నిధులను ఖర్చు చేసిందని తెలిపారు. 2023–24 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ అప్పులు రూ. 3,50,520.39 కోట్లు అయితే, అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆస్తుల విలువ రూ. 4,15,099.69 కోట్లుగా ఉందని పేర్కొన్నారు. అంటే, అప్పుల కంటే ఆస్తుల విలువ రూ. 64,579 కోట్లు ఎక్కువని వివరించారు.

## రాహుల్‌కు నోటీసులా? వాళ్లెవరు?

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి కర్ణాటక రాష్ట్ర ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేయడంపై ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తీవ్రంగా స్పందించారు. రాహుల్ గాంధీకి నోటీసులు ఇచ్చే అధికారం ఎన్నికల సంఘానికి లేదని ఆయన సోమవారం స్పష్టం చేశారు. అవసరమైతే తామే ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు. బెంగళూరులో విలేకరులతో మాట్లాడుతూ, "రాహుల్ గాంధీకి నోటీసులు ఇవ్వడానికి వాళ్లెవరు? వాళ్లను నోటీసులు ఇవ్వమనండి. నోటీసులు ఇచ్చే అధికారం మాకుంది, మేమే వాళ్లకు నోటీసులు పంపిస్తాం" అని డీకే శివకుమార్ ఘాటుగా వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యబద్ధంగా తాము ఎన్నికల్లో గెలిచామని, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించే హక్కు మాత్రమే ఈసీకి ఉందని, తమకు నోటీసులు జారీ చేసే హక్కు లేదని ఆయన అన్నారు. ఈసీ నోటీసులపై చట్టపరంగా స్పందిస్తామని తెలిపారు.

**అసలేం జరిగింది?**

ఎన్నికల్లో మోసం జరిగిందంటూ రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలకు సంబంధించి ఆధారాలు సమర్పించాలని కోరుతూ కర్ణాటక రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) వి. అన్బుకుమార్ ఆదివారం ఆయనకు నోటీసులు జారీ చేశారు. ఆగస్టు 7న ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో షకున్ రాణి అనే మహిళ రెండుసార్లు ఓటు వేశారని రాహుల్ ఆరోపించారు. పోలింగ్ అధికారి రికార్డుల ప్రకారమే తాను ఈ విషయం చెబుతున్నానని, అందుకు సంబంధించిన పత్రాన్ని కూడా ప్రదర్శించారు.

అయితే, రాహుల్ చూపించిన పత్రం అధికారికమైనది కాదని సీఈఓ తన నోటీసులో పేర్కొన్నారు. తాము జరిపిన ప్రాథమిక విచారణలో షకున్ రాణి ఒక్కసారే ఓటు వేసినట్లు తేలిందని వివరించారు. ఈ నేపథ్యంలో, షకున్ రాణి గానీ, మరెవరైనా గానీ రెండుసార్లు ఓటు వేశారని నిర్ధారణకు రావడానికి మీ వద్ద ఉన్న ఆధారాలను, సంబంధిత పత్రాలను సమర్పించాలని రాహుల్ గాంధీని ఆ నోటీసులో కోరారు. దీని ఆధారంగా తాము పూర్తిస్థాయి విచారణ చేపడతామని తెలిపారు.

ఈ నెల 8న జరిగిన ఓ ర్యాలీలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, గత 10 ఏళ్ల ఎలక్ట్రానిక్ ఓటర్ల జాబితాను, వీడియో రికార్డింగ్‌లను భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అలా చేయకపోతే, ఈసీఐ నేరాన్ని దాచిపెడుతున్నట్లేనని ఆయన ఆరోపించారు.

## రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై దర్యాప్తు జరపాలి

- మొదటి పేజి తరువాయి

ముఖ్యమంత్రి స్టాలిన్ మద్దతు పలికారు. ఈసీని బీజేపీ రిగ్గింగ్ యంత్రంగా మార్చిందని ఆయన మండిపడ్డారు. పోలింగ్ కు సంబంధించి జరుగుతున్న అక్రమాలపై పోరాటంలో కాంగ్రెస్ తో డీఎంకే కలిసి నడుస్తుందని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని పట్టపగలే అపహాస్యంపాలు చేస్తుంటే చూస్తూ ఊరుకోలేమని అన్నారు. రాహుల్ చేసిన ఆరోపణలపై దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు.మరోవైపు, ప్రతి పౌరుడి ఓటు హక్కు కోసం ప్రతిపక్షాలు నిరసన తెలుపుతున్నాయని రాహుల్ గాంధీ అన్నారు. స్పష్టమైన ఓటర్ల జాబితాను ఈసీ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక నియోజకవర్గంలో సర్వే నిర్వహించగా... దాదాపు లక్ష నకిలీ ఓట్లు తేలాయని గుర్తు చేశారు. ఈ నిజాన్ని దేశం ముందు ఉంచామని... అయినప్పటికీ ఎన్నికల కమిషన్ మాత్రం దీనిపై మౌనంగా ఉందని విమర్శించారు. ఇంకోవైపు ఈరోజు ఢిల్లీలో విపక్ష పార్టీల ఎంపీలు నిర్వహించిన 'పార్లమెంట్ టు ఈసీ' ర్యాలీ ఉద్రిక్తంగా మారింది. అఖిలేశ్ యాదవ్ సహా పలువురు విపక్ష ఎంపీలు బ్యారికేడ్లు ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో రాహుల్, ప్రియాంక సహా పలువురు నేతలను పోలీసులు అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు.

## హైడ్రాలో పనిచేసే ఎవరి జీతాలూ తగ్గించం..

- మొదటి పేజి తరువాయి

హామి ఇచ్చారు. మార్షల్స్ జీతాలు పెంచే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని తగిన మేరకు త్వరలోనే పెంపు ఉండబోతుందని తెలిపారు. మార్షల్స్ overtime అంశాన్ని పరిశీలించి, దీనిపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని రంగనాథ్ చెప్పారు. జీతాల విషయాన్ని సీఎం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం లో చొరవ చూపుతానని అన్నారు. కమిషనర్ ఇచ్చిన హామీలో సంతృప్తి చెందిన హైడ్రామార్షల్స్ మూడు నెలల పాటు వేచి చూస్తామని ప్రకటించారు. జీతాల పెంపు జరిగే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## రేవంత్ రెడ్డికి తెలంగాణ హైకోర్టులో ఊరట

- మొదటి పేజి తరువాయి

దాఖలు చేశారు. ఈ క్రమంలో రేవంత్ పిటిషన్ పై ధర్మాసనం పలుమార్లు విచారణ చేపట్టింది. ఇరుపక్షాల వాదనలను విన్న హైకోర్టు కేసును కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది.

## వీధుల్లో కుక్కలు వద్దు.. వెంటనే తరలించండి

- మొదటి పేజి తరువాయి

తరలించాలని సోమవారం స్పష్టం చేసింది. ఈ ప్రక్రియకు ఎవరైనా అడ్డుతగిలితే తీవ్రమైన చర్యలు తీసుకుంటామని, కోర్టు ధిక్కరణగా పరిగణిస్తామని హెచ్చరించింది. పెరిగిపోతున్న కుక్కకాటు ఘటనలు, రేబిస్ మరణాలపై వచ్చిన వార్తలను సుమోటోగా స్వీకరించిన జస్టిస్ జేబీ పార్థీవాలా, జస్టిస్ ఆర్. మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు విచారణ చేపట్టింది. "ఇది ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన విషయం. ఇందులో ఎలాంటి భావోద్వేగాలకు తావులేదు. తక్షణమే చర్యలు తీసుకోవాలి" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. వీధి కుక్కల సమస్యపై కేవలం కేంద్ర ప్రభుత్వం వాదనలు మాత్రమే వింటామని, జంతు ప్రేమికులు లేదా ఇతర సంస్థల పిటిషన్లను అనుమతించేది లేదని స్పష్టం చేసింది.ఢిల్లీ–ఎన్‌సీఆర్ పరిధిలోని మున్సిపల్ అధికారులు తక్షణమే ప్రత్యేక డాగ్ షెల్టర్లను ఏర్పాటు చేయాలని కోర్టు ఆదేశించింది. కుక్కలను పట్టుకోవడం, స్టెరిలైజేషన్, టీకాలు వేయడంలో శిక్షణ పొందిన సిబ్బందిని నియమించాలని సూచించింది. షెల్టర్ల నుంచి కుక్కలు తప్పించుకోకుండా సీసీటీవీలు ఏర్పాటు చేయాలని, కుక్కకాటు ఘటనలపై ఫిర్యాదుల కోసం వెంటనే హెల్ప్‌లైన్ ప్రారంభించాలని స్పష్టం చేసింది. అవసరమైతే ఈ పని కోసం ప్రత్యేక దళాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని సూచించింది.గతంలో కుక్కల తరలింపు కోసం ఒక స్థలాన్ని గుర్తించగా, జంతు హక్కుల కార్యకర్తలు స్టే ఆర్డర్ తెచ్చారని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. "క ంతమంది జంతు ప్రేమికుల కోసం మన పిల్లలను బలివ్వలేం" అని వ్యాఖ్యానించింది. తరలింపును అడ్డుకునే ఉద్దేశంతో వీధి కుక్కలను దత్తత తీసుకోవడానికి కూడా అనుమతించేది లేదని తేల్చి చెప్పింది.షెల్టర్లకు తరలించిన ఏ ఒక్క కుక్కను కూడా తిరిగి వీధుల్లోకి వదలకూడదని, ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని కోర్టు హెచ్చరించింది. ఈ ఏడాది జనవరి నుంచి జూన్ మధ్య ఢిల్లీలో 49 రేబిస్ కేసులు, 35,198 కుక్కకాటు ఘటనలు నమోదైనట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. పరిస్థితి తీవ్రంగా ఉందని, తక్షణ చర్యలు అత్యవసరమని కోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది.

## స్త్రీశక్తి పథకం కాదు... స్త్రీ వంచన పథకం

- పెండ్యాల అభిషేక్ బాబు

**టీ నర్సాపురం, పెన్ పవర్, ఆగస్టు 11 :**స్త్రీశక్తి పథకం కాదని... స్త్రీ వంచన పథకం అని అట్లాగే... కూటమి ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయంతో ఆటో డ్రైవర్ల కుటుంబాలు అందకారమేనని వైఎస్సార్ సీపీ నాయకులు పెండ్యాల అభిషేక్ బాబు అన్నారు. మరో నాలుగు రోజుల్లోనే స్త్రీశక్తి పథకం అమలుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ఎన్నికల సమయంలో ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలు రాష్ట్ర నలుమూలల ఎక్కడికైనా ప్రయాణం చేయవచ్చని నమ్మబలికి అధికారంలోకి వచ్చాక అదీ సంవత్సరకాలం గడిచిన తర్వాత ఆంక్షలతో కూడిన ఉచిత బస్సు ప్రయాణానికి ఆర్భాటంగా శ్రీకారం చుట్టి స్త్రీలను మోసగించడమే అన్నారు. ఈ పథకం స్త్రీశక్తి పథకం కాదని....స్త్రీ వంచన పథకం అని అన్నారు.ఇప్పటికైన ఆంక్షలు లేని ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలులకు కల్పించాలనిఅన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఆటో డ్రైవర్లు ఆటోను నడుపుతూ రాష్ట్రంలో లక్షలాదిమంది కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నారని, చాలామంది ఫైనాన్స్ లలో ఆటోలను కొనుగోలు చేసి నెలనెలా వాయిదాలతో ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులుపడుతున్నారని కూటమి ప్రభుత్వం ఆటో యూనియన్ లతో చర్చించ కుండా ఏకపక్ష నిర్ణయం



తీసుకోవడాన్ని ఆటో డ్రైవర్లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నార అన్నారు.ఆటో యూనియన్ లతో చర్చించి వారికి ఉపాధి అవకాశాలతో పాటు ఆర్థిక భరోసాను కూడా కూటమి ప్రభుత్వం కల్పించాలని అభిషేక్ బాబు డిమాండ్ చేశారు.

## శ్రీ జగన్మోహిని కేశవ %ద% గోపాల స్వామి ఆలయానికి భక్తుల విరాళాలు






**ఆత్రేయపురం పెన్ పవర్ ఆగస్టు 11:**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలోని శ్రీ జగన్మోహిని కేశవ %ద% గోపాల స్వామి ఆలయానికి తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు.
సోమవారం ఆలయ అర్చకులు ఖండవల్లి శేషాచార్యులు స్వామివారికి విశిష్ట పూజా కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమెరికా దేశానికి చెందిన మేధా రాకేష్ రెడ్డి%-%దీప్తి దంపతులు నిత్య అన్నదాన పథకానికి రూ. 21,000 విరాళాన్ని ఆన్‌లైన్ ద్వారా సమర్పించారు. వారికి రశీదు, శ్రీ స్వామివారి చిత్రపటం, ప్రసాదం పోస్టు ద్వారా పంపడమేగాక, శేష వస్త్రంతో సత్కరించారు.అదే విధంగా కొవ్వూరు గ్రామానికి చెందిన చామర్తి నాగ కుమార్%-%అనురాధ దంపతులు రూ. 10,116 విరాళం అందించారు. వీరికి ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ అధికారి ఏ. శ్రీనివాస్ శ్రీ స్వామివారి చిత్రపటం, ఆలయ చరిత్ర పుస్తకం, శేష వస్త్రంతో సత్కరించారు.

## కనకదుర్గ అమ్మవారి ఆలయ ప్రారంభోత్సవం



**శంఖవరం, పెన్ పవర్,ఆగస్టు 11:**శంఖవరం మండలం కొంతంగి కొత్తూరు, యుజెపురం గ్రామాల ఇలవైపు దేవత శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి ప్రాణ ప్రతిష్ట మరియు ఆలయ ప్రారంభోత్సవం జరిగినది సంవత్సరం పూర్తయిన సందర్భంగా, ఆదివారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి కృపకు కృతజ్ఞతలు తెలిపారు. పల్లెలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## నులి పురుగుల నివారణతో ఆరోగ్యం



**సీతానగరం, పెన్ పవర్, ఆగస్టు 11:**కడుపులో నులి పురుగులతో పిల్లలు అనేక అనారోగ్య సమస్యలతో బాధపడుతుంటారు. వారి శారీరక, మానసిక ఎదుగులపై నులి పురుగులు తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. ఈ నేపథ్యంలో నులి పురుగులను నిర్మూలించడమే లక్ష్యంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. సీతానగరం మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నులు పురుగుల నివారణ కార్యక్రమం మండల అధికారులతో పోస్టర్ ఆవిష్కరించారు, ఈ సందర్భంగా డాక్టర్ యేసు రాణి మాట్లాడుతూ నులిపురుగుల వల్ల పిల్లలకు రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం వంటి సమస్యలు వస్తాయని వివరించారు. అంగన్వాడి సూపర్వైజర్ పెద్ద లక్ష్మి మాట్లాడుతూ
విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువుల్లో రాణిస్తారని, అందుకు ప్రతి ఒక్కరూ నూలిపురుగులు మందులను తీసుకొని నివారించాలని కోరారు.రోగ నిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది
పోషకాహార వినియోగాన్ని పెంచుతుంది
రక్తహీనతను నియంత్రిస్తుంది
నులిపురుగుల సంక్రమణను తగ్గిస్తుందిపిల్లల్లో ఏకాగ్రత, హాజరును పెంచుతుంది. తద్వారా పని సామర్థ్యం, జీవనోపాధి అవకాశాల్లో మెరుగుదల కన్పిస్తుంది.తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యం. భారతి, ఏ పీ ఓ, సత్యవతి, కే ఆదిలక్ష్మి, జిలాని, ఎం పి హెచ్ ఓ వైయస్ రాయుడు, తదితరులు పాల్గొన్నారు,

## టెన్త్ లో ప్రతిభ చూపిన విద్యార్థులకు 30 వేలు ఇచ్చిన గుప్తదాత...





**కపిలేశ్వరపురం మండలం,పెన్ పవర్ ఆగస్టు 11**
అంగర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షలు రాసి ప్రథమ,ద్వితీయ,తృతీయ శ్రేణుల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఒక సామాజిక వేత్త, ఒక గుప్త దాత ,విద్యాప్రదాత ఒక్కొక్కరికి రూ 10,116 రూపాయలను నగదు ను సోమవారం విద్యార్థుల ముగ్గురి గృహాలకు అంగర గ్రామ మాజీ సర్పంచ్ సంకబత్తుల స్వామి కాపు ఇతర పెద్దలు వెళ్ళి ప్రతిభ విద్యార్థులకు అందించడం జరిగింది స్కూల్ ప్రథమ శ్రేణి లో ఉత్తీర్ణత సాధించిన పేపకాయల ప్రసన్న ద్వితీయ శ్రేణి అరవపల్లి ఈశ్వరి తృతీయ శ్రేణి లో ఉత్తీర్ణత కర్రి జాహ్నవి విద్యార్థులకు ఒక్కొక్క విద్యార్థికి10116 రూపాయలు నగదును అందజేశారు. ఈ సందర్భం గా దాత మాట్లాడుతూ విద్య లో ఇలాగే ప్రతిభ కొనసాగిస్తూ ఉన్నత శిఖరాలు
సాధించాలని పేర్కొన్నారు గుప్త దాత గతం లో అంగర హైస్కూల్ కు విద్యార్థులకూ అవసరమైన విద్య ఉపకారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంకబత్తుల స్వామికాపు గారు కొమ్మిశెట్టి సూరిబాబు గారు వీరబాబు గారు శరత్ గారు పాల్గొన్నారు

## దేశభక్తి తో ఆత్రేయపురం






- ‘హర్ ఘర్ తిరంగా’
- ప్రారంభోత్సవ ర్యాలీకి ఉత్సాహభరిత స్పందన
- ప్రతి ఇంట జాతీయ పతాకం ఎగురవేసి దేశభక్తి, ఐక్యతను చాటుదాం..

**ఆత్రేయపురం,పెన్ పవర్ ఆగస్టు 11:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ‘హర్ ఘర్ తిరంగా’ కార్యక్రమం సోమవారం ఆత్రేయపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో దేశభక్తి జోష్ మధ్య ఘనంగా ప్రారంభమైంది. ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్. వెంకట రామన్, తహశిల్దార్ టి.ఆర్. రాజేశ్వరరావు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో, జాతీయ పతాక గౌరవాన్ని ఇంటింటికీ చేర్చాలనే పిలుపునిచ్చారు.
మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుండి ఆత్రేయపురం మెయిన్ రోడ్డువరకు సాగిన ర్యాలీలో, పాల్గొన్న వారు దేశభక్తిని రగిలించే నినాదాలు చేస్తూ, ప్రజల్లో జాతీయ పతాకం పట్ల గౌరవం, గర్వాన్ని పెంపొందించారు.
ఈ సందర్భంగా ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్. వెంకట రామన్ మాట్లాడుతూ, “జాతీయ జెండా ఎగరవేయడం దేశ గౌరవాన్ని చాటడమే కాక, సమాజ బంధాలను బలపరుస్తుంది” అని అన్నారు. తహశిల్దార్ టి.ఆర్. రాజేశ్వరరావు మాట్లాడుతూ, “ఈ కార్యక్రమం లక్ష్యం ప్రతి ఇంటిపై జాతీయ పతాకం ఎగురవేసి దేశభక్తి, ఐక్యతను మరింత బలపరచడం” అని తెలిపారు.
కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ డి. చిన్న అబ్బులు, మండల విద్యాశాఖాధికారి పి.వి. ప్రసాదరావు, మండల పరిషత్ పరిపాలనాధికారి వి. రామ స్వరూప్, పంచాయితీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## చేనేతలకు, మగ్గాలకు ఉచిత విద్యుత్ - వనమాడి కొండబాబు







**కాకినాడ, పెన్ పవర్,ఆగస్టు 11:**ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కూటమి ప్రభుత్వం చేనేత వర్గాలకు పలు శుభవార్తలు అందజేస్తోందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) అన్నారు. చేనేత మగ్గాలకు నెలకు 200 యూనిట్ల, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్, చేనేత వస్త్రాలపై 5% జీఎస్టీ ను రాష్ట్ర ప్రభుత్వం భరించడం, అలాగే “నేతన్న భరోసా” పథకం కింద ప్రతి చేనేత కుటుంబానికి సంవత్సరానికి ?25,000 అందజేయడం జరుగుతోందని తెలిపారు. సోమవారం, ఈ పథకాల అమలుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ కార్యవర్గ సభ్యులు పప్పు దుర్గా రమేష్, కాకినాడ పట్టణ పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు వింజమూరి వెంకట సుబ్బారావు (చినబాబు) ఆధ్వర్యంలో చేనేతలతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా చేనేత మగ్గానికి పూజ చేసి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి, “థాంక్యూ సిబిఎన్ సార్” నినాదాలతో 100 అడుగుల చేనేత చీరను ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ, చేనేత జాతీయోద్యమ నాయకుడు కీర్తిశేషులు ప్రగడ కోటయ్య జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని, ఆయన భారీ విగ్రహాన్ని మంగళగిరి నేతన్న సెంటర్ వద్ద నిర్మించేందుకు ప్రతిపాదించిందని తెలిపారు. కూటమి విజయంలో చేనేత వర్గం కీలక పాత్ర పోషించిందని, భవిష్యత్తులోనూ చేనేతల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో పొన్నగంటి సత్యనారాయణ, బడిగంటి దేవి, జగ్గారపు మల్లికార్జున, పసగడుగుల శేషగిరిరావు, నక్కిన విజయలక్ష్మి, గుడిమెట్ల వీర్రాజు, పోతా బత్తుల పవన్ కుమార్, కొల్లు వెంకటేశ్వరరావు, వల్లభ దాస శివాజీ గణేష్, చిల్లపల్లి గణపతి, పల్లెవెల లక్ష్మి రాజ్, మంచింశెట్టి నటరాజ్, శీరం లక్ష్మణప్రసాద్, పందిరి చంద్రశేఖర్, పొన్నగంటి రామారావు, తిప్పాని స్వరూప్, తుమ్మ కుమారి, ఇ%శీ%దన శ్రీనివాస్, పంపన వెంకటేశ్వరరావు, పాడిశెట్టి సుబ్రహ్మణ్యం, కడారి భవాని మధు, పప్పు వీర కుమార్, పచారి నాగేశ్వరరావు, చిలుకోటి రామ్మోహనరావు, పంపన ఎర్రం ప్రసాద్, శాగా సత్యలింగం, కొల్లి శివ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మీకోసం అర్జీదారుల సమస్యలకు నిర్ణీత గడువులోపే సంతృప్తికర పరిష్కారం చూపాలి



**- కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత**

**కొవ్వూరు, పెన్ పవర్, ఆగస్ట్ 11:**మీకోసం వేదికలో అర్జీదారుల సమస్యలను నిర్ణీత గడువులోపే సంతృప్తికరంగా పరిష్కరించాలన్నదే తమ లక్ష్యమని కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత అన్నారు.
సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ %-% మీకోసం కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ రోజు పిజిఆర్ఎస్ ద్వారా మొత్తం 26 అర్జీలు అందాయని తెలిపారు. వారానికి రెండు రోజులు సంబంధిత శాఖల జిల్లా, డివిజన్ అధికారులతో సమావేశాలు నిర్వహించి అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రతి అర్జీని పూర్తిగా పరిశీలించి, దరఖాస్తుదారులు సంతృప్తి చెందే విధంగా చర్యలు చేపడతామన్నారు. అర్జీల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నిర్లక్ష్యానికి తావులేకుండా అంకితభావంతో పనిచేయాలని సూచించారు. పిజిఆర్ఎస్‌లో ప్రజల నుంచి అందిన అర్జీల పరిష్కార సరళిపై ప్రధానంగా దృష్టి పెట్టాలని తెలిపారు. కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించి, క్షేత్రస్థాయిలో సమస్యలకు తక్షణ పరిష్కారం చూపించి, అర్జీలు రీఓపెన్ అవకుండా చూసుకోవాలని ఆర్డీవో అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల నుంచి అందిన ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి





● జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సంబంధిత అధికారులకు ఆదేశం

**కాకినాడ, పెన్ పవర్, ఆగస్టు 11:**సోమవారం కలెక్టరేట్ వివేకానంద హాలులో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ షణ్మోహన్, జేసీ రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ మానీష, జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకటరావు, ఇతర అధికారులతో కలిసి పాల్గొన్నారు.బియ్యం కార్డు మంజూరు, పేర్ల మార్పులు, పింఛన్లు, ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు, రీ-సర్వే, ఆక్రమణలు తొలగింపు, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, తల్లికి వందనం ఆన్‌లైన్ సమస్యలు వంటి అంశాలపై మొత్తం 441 అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ, "ప్రతి వారం జరుగుతున్న ఈ కార్యక్రమంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. అధికారులు అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తికర పరిష్కారం ఇవ్వాలి. పరిష్కరించిన దరఖాస్తులను జిల్లా స్థాయిలో ఆడిట్ చేసి నివేదిక పంపిన తర్వాత రాష్ట్ర ఆడిట్‌కు పంపబడతాయి" అని తెలిపారు.

అలాగే, హాజరు కాలేకపోయిన వారు తమ అర్జీలను %ఎవవనిశీయిఖఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చని, అర్జీ స్థితి తెలుసుకోవడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1100 కు కాల్ చేయవచ్చని సూచించారు.కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులతో పాటు కలెక్టరేట్ విభాగాధిపతులు పాల్గొన్నారు.

# వాడపల్లి ఆలయానికి 12,లక్షల బ్యాటరీ కార్ల విరాళం



**ఆత్రేయపురం పెన్ పవర్ ఆగస్టు 11:**కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం, జె.ఎస్.ఎన్. రాజు కన్స్ట్రక్షన్స్ వారు రూ. 12 లక్షల విలువైన బ్యాటరీ కార్లను సోమవారం ఆలయానికి విరాళంగా అందజేశారు. దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు తెలిపారు.ఈ వాహనాలను ఈ నెల 15వ తేదీన భక్తుల వినియోగానికి అందుబాటులోకి తీసుకువస్తారు. దాతల ఔదార్యాన్ని ప్రశంసిస్తూ, భక్తుల సౌకర్యం కోసం ఇది ఎంతో ఉపయోగకరమవుతుందని ఆయన అభినందించారు.

# గోకవరంలో బిజెపి ఆధ్వర్యంలో తిరంగా యాత్ర





**గోకవరం , పెన్ పవర్, ఆగస్టు 11 :** స్వాతంత్ర్యం సాధించి 78 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఆజాదిక అమృత మహోత్సవ్ లో భాగంగా దేశవ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలో జాతీయ పతాకాలతో ర్యాలీలు నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం మధ్యాహ్నం గోకవరంలో తిరంగా యాత్ర నిర్వహించారు.గ్రామ దేవత గుబ్బలమ్మ ఆలయం వద్ద ప్రారంభమైన యాత్ర మెయిన్ రోడ్డు మీదుగా గ్రామపంచాయతీ కార్యాలయం వరకు కొనసాగింది.ఈ యాత్రలో గోకవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొని సుమారు 150 మీటర్ల జాతీయ జెండాను ప్రదర్శించారు . మండల బిజెపి అధ్యక్షుడు ఇనకోటి బాపన్న దొర ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో బిజెపి సీనియర్ నాయకులు రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ మట్ట మంగరాజు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల కృష్ణ వర్మ, స్టేట్ కౌన్సిల్ మెంబర్ సత్తి వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి కోన వెంకట సురేష్, ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. గ్రామ గ్రామాన ప్రజలలో ముఖ్యంగా విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించడం కోసం భారతమాత వైభవాన్ని చాటి చెప్పడం కోసం కులమతాలకు అతీతంగా,ప్రతి మండల కేంద్రంలోనూ ర్యాలీలు చేస్తున్నామని అదేవిధంగా ఈనెల 14వ తేదీన దేశ విభజన సందర్భముగా జరిగిన విధ్వంసాన్ని గుర్తు చేసుకుంటూ ఆరోజు రాత్రి కొవ్వొత్తుల ర్యాలీలు నిర్వహించాలని, ఈనెల 15వ తేదీన ప్రతి ఇంటిపైన త్రివర్ణ పతాకం ఎగురవేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ముప్పిడి నాగేశ్వరరావు, పార్టీ నాయకులు బత్తుల వెంకన్న బాబు, ఉంగరాల ఆదివిష్ణు, కరిబండి వెంకటేశ్వరరావు, సిద్ధ వాసు, మామిడి వీర వెంకట సత్యనారాయణ, కటకం బూరయ్య, రేలంగి అప్పారావు, ముమ్మిడివరపు రామకృష్ణ, దాసరి నరసింహారావు, గుంతెన బాపిరాజు, ముక్క శ్రీను, ఏగి సాంబశివ, పిల్లా సత్యనారాయణ, వెంకట రామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కృషి, పట్టుదలతో విజయాన్ని సాధించిన లక్ష్మీ లావణ్యకు కలెక్టర్ పి.ప్రశాంతి అభినందనలు





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, ఆగస్ట్ 11:**ఏపీ ఓపెన్ స్కూల్ ద్వారా జారీ చేసిన ఉత్తీర్ణత ధ్రువపత్రాన్ని సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామానికి చెందిన దివ్యాంగురాలు ఆకుల లక్ష్మీ లావణ్యకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ కృషి, పట్టుదల ఉంటే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చని, దివ్యాంగురాలు లావణ్య లక్ష్మీ వంటి వారే ప్రత్యక్ష సాక్ష్యమని తెలిపారు. ఇటీవల జరిగిన 10వ తరగతి వార్షిక పరీక్షల్లో 500 మార్కులకు 345 మార్కులు సాధించి, 69 శాతంతో మొదటి శ్రేణిలో ఉత్తీర్ణత సాధించిన ఆమె చదువును కొనసాగించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ప్రోత్సహించారు. ఆమెకు ప్రభుత్వం ద్వారా ప్రతినెలా రూ.15,000 పెన్షన్ అందిస్తున్నట్లు వివరించారు. మానవతా దృక్పథంతో ఆకుల లక్ష్మీ లావణ్యకు సహకారం అందించడం ఆదర్శనీయమని కలెక్టర్ అభినందించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షించిన 'పి-4' కార్యక్రమంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు ప్రధాన పాత్ర పోషించాలన్నారు. రాష్ట్ర ఎస్సీ కమీషన్ ఛైర్మన్ కే.ఎస్.జవహర్, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, డి.ఈ.ఓ. కే.వాసుదేవరావు తనకు అన్ని విధాల అండగా నిలిచి, ప్రోత్సాహం అందించడం జరిగిందని, వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు లక్ష్మీ లావణ్య అన్నారు. ఈ సందర్భంలో నాయకులు బూరుగుపల్లి రాఘవులు, ఆటో డ్రైవర్ రేలంగి సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఎటపాక రహదారిపై టిప్పర్ అదుపు తప్పడంతో భారీగా ట్రాఫిక్ జామ్.





**జమాల్ ఖాన్ ప్రోద్బలంతో జెసిపి తో రోడ్డు మరమ్మతులు.**

**ఎటపాక ,పెన్ పవర్,ఆగస్టు 11 :** ఎటపాక పోలీస్ స్టేషన్ పరిధిలోని చర్ల రోడ్డు పై ఏర్పడిన గోతుల్లో సోమవారం భద్రాచలం నుండి గౌరవరం వెళుతున్న మెటల్ లోడు టిప్పర్ అదుపుతప్పి గోతిలో పడి పోవడంతో వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. గంటల కొలది వ్యవధి కావడంతో రెండు వైపులా భారీ వాహనాలు ఆర్టిసి బస్సులు ప్రైవేటు వాహనాలు కార్లు తదితరవి స్తంభించి పోవడంతో తీవ్రమైన రహదారి అసౌకర్యం చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న జేకే సిటీ ట్రస్ట్ చైర్మన్ ఎండి జమాల్ ఖాన్ వెంటనే ట్రాఫిక్ వద్దకు వెళ్లి జరిగిన సంఘటనను తెలుసుకొని వెంటనే జెసిబి తెప్పించి గోతులను పూడ్చి రహదారి సౌకర్యాన్ని కల్పించడంతో ఇరు రువైపులా వాహనాలు తరలి వెళ్ళినాయి. ఎటపాక పోలీసు సిబ్బంది వాహనాలను అదుపు చేస్తూ భారీ వాహనాలను నియంత్రిస్తూ ట్రాఫిక్ సమస్యను తొలగించడం జరిగింది. టిప్పర్ డ్రైవర్ అనారోగ్యం వలన జ్వర పీడితుడు కావడంతో ఈ ఘటన జరిగిందని తెలియడంతో డ్రైవర్ను తన ఆసుపత్రికి తీసుకువెళ్లి ఆహారం ఇచ్చి చికిత్సలు కూడా జమాల్ ఖాన్ నిర్వహించడం జరిగింది. భారీ స్థాయిలో చర్ల వైపు నుండి ఎటపాక మండలం మీదుగా తెలంగాణ వైపుకు వెళుతున్న ఇసుక లారీల తాకిడికి రోడ్డు ధ్వంసం అయింది. గతంలో స్థానికులు కూడా భారీ స్థాయిలో రాత్రి పగలు తరలి వెళ్తున్న ఇసుక వాహనాల వలన దుమ్ము ధూళితో వాహనదారులు గ్రామస్తులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన కూడా చేపట్టడం జరిగింది. జమాల్ ఖాన్ సహాయంతో ఈరోజు సమస్య పరిష్కారం కావడంతో స్థానికులు వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెకెసి ట్రస్ట్ సభ్యులు నటరాజ్, అజీజ్, జావీద్, షాజహాన్ పాల్గొన్నారు.

# రామచంద్రపురంలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ







**జాతీయత, దేశ సమగ్రతే మన అందరి లక్ష్యం**

**రామచంద్రపురం, పెన్ పవర్ ఆగస్టు 11:**జాతీయత, దేశ సమగ్రత మనందరి లక్ష్యం కావాలి అనే నినాదాలతో రామచంద్రపురంలో సోమవారం హర్ ఘర్ తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో భారీ త్రివర్ణ పతాకాన్ని పట్టణ పురవీధుల గుండా రెపరెపలాడించారు.ర్యాలీ మున్సిపల్ కార్యాలయం నుండి ప్రారంభమై మెయిన్ రోడ్డు మీదుగా రాజగోపాల్ సెంటర్ వరకు సాగింది. ఈ సందర్భంగా పాల్గొన్న ఆర్డీవో అఖిల, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ, జాతీయతను, దేశ సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.స్వాతంత్ర్యం అనేది అనేకమంది మహానుభావుల త్యాగఫలమని గుర్తుచేశారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో, ఈ నెల 13, 14, 15 తేదీల్లో ప్రతి ఇంటి పై జాతీయ జెండాను ఎగురవేసి దేశ ప్రతిష్టను పెంపొందించాలన్నారు. యువతలో దేశభక్తి మరింత పెంపొందాలని సూచించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ రాజు, డి.ఈ. శ్రీకాంత్, మున్సిపల్ అధికారులు, కూటమి పార్టీ నాయకులు, అధిక సంఖ్యలో విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవానికి ఏర్పాట్లు పూర్తి-డా.పి.అన్నపూర్ణ

**తాళ్ళపూడి, పెన్ పవర్, ఆగస్ట్ 11:**మంగళవారం జరిగే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవానికి సంబంధించి మలకపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని వైద్యాధికారిణి డా.పి.అన్నపూర్ణ తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి మాట్లాడుతూ మనదేశంలో 30 శాతం మంది పిల్లలు నులిపురుగుల వల్ల కలిగే వివిధ రకాలైన రుగ్మతలతో బాధపడుతున్నారని, ముఖ్యంగా రక్తహీనత, ఆకలి లేకపోవడం, నీరసం, బద్ధకంగా ఉండటం వంటి లక్షణాలు పిల్లలలో ఎక్కువగా ఉన్నాయని అన్నారు. కనుక వీటిని నివారించాలంటే ప్రతి ఒక్కరు వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని, భోజనానికి ముందు, మలవిసర్జన తరువాత సబ్బుతో చేతులను శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. పరిశుభ్రమైన ఆహార పదార్థాలను మాత్రమే తినాలని, బయట తిరిగేటప్పుడు కాళ్లకు చెప్పులు ధరించాలని తెలిపారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి అల్బెండాజోల్ మాత్రలు వేసుకోవడం వలన ఈ వ్యాధి బారిన పడకుండా ఉండవచ్చని తెలియజేశారు. ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరు ఈ మాత్రలు వేసుకోవాలని చెప్పారు. మలకపల్లి ఆరోగ్యకేంద్రం పరిధిలోని 19 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, 25 అంగన్వాడీ సెంటర్లలోని 3515 మంది పిల్లలకు మంగళవారం మాత్రల పంపిణీ జరుగుతుందని పేర్కొన్నారు. మాత్రలు వేసుకోని పిల్లలకు ఈ నెల 20వ తేదీన జరిగే మాప్ అప్ రౌండ్ నందు మ్రింగించడం జరుగుతుందని, కనుక తల్లిదండ్రులందరు మీ పిల్లలు మాత్రలు వేసుకునేలా చూడాలని తెలిపారు.



# ప్రతిభావంతులైన విద్యార్థులకు గుప్తదాత ఆర్థిక ప్రోత్సాహం





**కపిలేశ్వరపురం, పెన్ పవర్,ఆగస్టు 11:**కపిలేశ్వరపురం మండలం అంగర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు గుప్తదాత ఆర్థిక సహాయం అందించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణుల్లో ఉత్తీర్ణులైన పేపకాయల ప్రసన్న, అరవపల్లి ఈశ్వరి, కర్రి జాహ్నవిలకు ఒక్కొక్కరికి రూ.10,116 చొప్పున అందజేశారు.ఈ నగదుసహాయాన్ని సోమవారం అంగర గ్రామ మాజీ సర్పంచ్ సంకబత్తుల స్వామికాపు, గ్రామ పెద్దలు కొమ్మిశెట్టి సూరిబాబు, వీరబాబు, శరత్‌ల సమక్షంలో విద్యార్థుల గృహాలకు వెళ్లి అందజేశారు.ఈ సందర్భంగా గుప్తదాత మాట్లాడుతూ విద్యలో ఇలాగే ప్రతిభ కొనసాగిస్తూ ఉన్నత శిఖరాలు సాధించాలని ఆకాంక్షించారు.గతంలోనూ ఆయన అంగర హైస్కూల్‌కు, విద్యార్థులకు అవసరమైన విద్యా ఉపకారాలను అందజేసినట్లు గుర్తుచేశారు.

# ద్రాక్షారామం పీహెచ్ సీ ని సందర్శించిన -డాక్టర్ మల్లేశ్వరి





**రామచంద్రపురం, పెన్ పవర్, ఆగస్టు 11:** డైరెక్టర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, అమరావతి నుండి జాయింట్ డైరెక్టర్ (సిడిపి, ఐడిఎస్పి ప్రోగ్రామ్) డాక్టర్ ఎన్. మల్లేశ్వరి, హెచ్ఇఓ హరి వెంకటేశ్వర్లు సోమవారం ఉదయం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్రాక్షారామాన్ని సందర్శించారు. హాస్పిటల్‌లో సాధారణ ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. రేపు (ఆగస్టు 12) జరగనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ అల్బెండజోల్ 400%ఎస్త్ర% మాత్రలు నమిలి మింగేటట్లు చూడాలని ఆదేశించారు. డాక్టర్ మల్లేశ్వరి మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని 1,726 అంగన్వాడి సెంటర్లు, 1,582 ప్రభుత్వ పాఠశాలలు, 480 ప్రైవేట్ పాఠశాలలు, 53 టెక్నికల్ మరియు నాన్-టెక్నికల్ కళాశాలల్లో మొత్తం 3,14,930 మంది పిల్లలకు మాత్రలు అందజేస్తున్నామని తెలిపారు. ఆ తరువాత బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలను సందర్శించి, మధ్యాహ్న భోజనం, వంటశాలలను పరిశీలించారు. పిల్లల్లో రక్తహీనత నివారణకు అల్బెండజోల్ మాత్రల అవసరాన్ని వివరించారు. అనంతరం మండలమ్మపేటలోని పాఠశాలలు, అంగన్వాడి సెంటర్లను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ద్రాక్షారామం పిహెచ్సి వైద్యురాలు డాక్టర్ రత్నసుధ, డివిజనల్ సూపర్వైజర్ జి. కమల్ శేషు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సి. హెచ్. శ్రీనివాస్, సిహెచ్ఓ వీర వేణి, సూపర్వైజర్లు జానకమ్మ, వరలక్ష్మి, శ్రీనివాస్, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇసుక స్టాక్ పాయింట్ ను తనిఖీ చేసిన తహసిల్దార్ కారం. సుబ్బారావు



ఎటపాక, పెన్ పవర్, ఆగస్టు 11: ఎటపాక మండల పరిధిలోని గుండాల గ్రామంలో ఉన్న ఇసుక స్టాక్ పాయింట్ను ఎటపాక మండల తహసిల్దార్ కారం. సుబ్బారావు సోమవారం తనిఖీ చేశారు, ఇసుక స్టాక్ పాయింట్ లో ఉన్న రిజిస్టర్ను క్షుణ్ణంగా పరిశీలించి పలు సూచనలను చేశారు, తెలంగాణ రిజిస్ట్రేషన్ ఉన్న వాహనాలకు ఇసుక లోడింగ్లు ఆపేయాలని ప్రతి వాహనానికి సంబంధించిన పత్రాలను తరువు చెక్ చేయాలని ఆదేశించారు, ఆంధ్ర ఆధార్ కార్డు ఉన్న వ్యక్తులకు మాత్రమే ఇసుక సరఫరా చేసే విధంగా నిబంధన పాటించాలని సూచించారు, నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలను తీసుకుంటామని హెచ్చరించారు, ఈ తనిఖీలలో రెవెన్యూ సిబ్బంది, మైనింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## భూమి పై సర్వ హక్కులు మావే... కొత్తపల్లి నాగేంద్రబాబు,వెంకటేశ్వర్లు....





**ఎటపాక,పెన్ పవర్, ఆగస్టు 22:**
ఎటపాక మండలం రాయనిపేట పంచాయితీ కొత్తూరు నారాయణపురం గ్రామంలోని సర్వే నెం 129,129 ఆ ,లోగల భూమి పై సర్వ హక్కులు మావే అని గుండాల గ్రామానికి చెందిన కొత్తపల్లి నాగేంద్రబాబు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు రెవెన్యూ అధికారులుకు
తెలిపారు,
ఎటపాక ఆర్ ఐ ,రెవెన్యూ సిబ్బంది కే ఎన్ పురం గ్రామంలోని భూమి దగ్గర విచారణకు రాగా ,భూమికి సంబంధించిన హక్కు పత్రాలుతో నాగేంద్రబాబు,వెంకటేశ్వర్లు విచారణకు హాజరయ్యారు. ఎటపాక ఆర్ ఐ. సందీప్ భూమి హక్కు పత్రాలు పరిశీలించి స్టేట్ మెంట్ రికార్డ్ చేసుకున్నారు. భూమి యజమానులు మాకే ఉన్నాయని పూర్తి ఆధారాలతో రెవెన్యూ అధికారులుకు వివరించారు. కొందరు వ్యక్తులు కావాలని దురుద్దేశ్యంతో మా భూమిని ఆక్రమించాలని చూస్తున్నారని రెవిన్యూ సిబ్బందికి తెలిపారు. మా తాత, ముత్తాతల నుండి ఈ భూమిని ఇప్పటి వరకు మేమే సాగులో ఉండి వ్యవసాయం చేసుకుంటున్నాము. ఈ భూమి పై ఎవరికీ హక్కు లేదు. కావున తమరు భూమి హక్కు పత్రాలు పరిశీలించి మాకు న్యాయం చేయాలని రెవిన్యూ అధికారులు ను కోరారు.

## తాళ్ళపూడి పి.హెచ్.సి లో "రండి టీ త్రాగుతూ మాట్లాడుకుందాం" కార్యక్రమం



**తాళ్ళపూడి, పెన్ పవర్, ఆగస్ట్ 11:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు సంఘం పిలుపు మేరకు సోమవారం తాళ్ళపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా.హారిక గుప్త ఆధ్వర్యంలో "రండి.. టీ.. త్రాగుతూ.. మాట్లాడుకుందాం.." కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వి.బి.జి.పి.వర్మ మాట్లాడుతూ ఉగ్యోగుల న్యాయ పోరాటానికి అవసరం అయిన ఆంధ్రప్రదేశ్ ట్రిభ్యునల్ ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ఉద్యోగుల బకాయిలు ప్రతి ఉద్యోగి ఎస్ఆర్ లో ఎంట్రీ చేసి బాండ్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, సీనియర్ కామ్రేడ్ ఎం.వెంకటేశ్వరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన ఐఆర్ వెంటనే ఇవ్వాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక స్టాక్ పాయింట్ ను తనిఖీ చేసిన తహసిల్దార్ కారం. సుబ్బారావు



**ఎటపాక,పెన్ పవర్,ఆగస్టు 11:** ఎటపాక మండల పరిధిలోని గుండాల గ్రామంలో ఉన్న ఇసుక స్టాక్ పాయింట్ను ఎటపాక మండల తహసిల్దార్ కారం.సుబ్బారావు సోమవారం తనిఖీ చేశారు, ఇసుక స్టాక్ పాయింట్ లో ఉన్న రిజిస్టర్ను క్షుణ్ణంగా పరిశీలించి పలు సూచనలను చేశారు, తెలంగాణ రిజిస్ట్రేషన్ ఉన్న వాహనాలకు ఇసుక లోడింగ్లు ఆపేయాలని ప్రతి వాహనానికి సంబంధించిన పత్రాలను తరువు చెక్ చేయాలని ఆదేశించారు, ఆంధ్ర ఆధార్ కార్డు ఉన్న వ్యక్తులకు మాత్రమే ఇసుక సరఫరా చేసే విధంగా నిబంధన పాటించాలని సూచించారు, నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలను తీసుకుంటామని హెచ్చరించారు, ఈ తనిఖీలలో రెవెన్యూ సిబ్బంది, మైనింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# కపిలేశ్వరపురంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ జోరుగా



**కపిలేశ్వరపురం, పెన్ పవర్, ఆగస్టు 11:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా సోమవారం కపిలేశ్వరపురంలో జెడ్పి విద్యార్థుల ఆధ్వర్యంలో భవ్యతరమైన ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లో మానవహారంకార్యక్రమం ద్వారా జాతీయ పతాక గౌరవాన్ని ప్రతిబింబించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ఏఎంసీ మాజీ చైర్మన్ పువ్వల చిట్టిబాబు సత్తిబాబు, మాజీ ఎంపీపీ నెక్కంటి రాంజీ, సర్పంచ్ సాకా శ్రీనివాస్, ఎంపీడీవో జి. రాజేంద్ర ప్రసాద్, జి. శ్రీనివాస్, తహశీల్దార్ ఆర్.ఎమ్.వి.వి.ఎన్. ఈశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో జుత్తుగ మల్లిఖార్జునరావు, ఎంఈఓ కె. తాతారావు, పంచాయితీ కార్యదర్శి కె. శివచక్రవర్తి, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ ర్యాలీ ద్వారా ప్రతి ఇంటా జాతీయ పతాకాన్ని ఎగరేయాలని, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.

# వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

**అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 11** :వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని పి. గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. పి. గన్నవరంలోని క్యాంప్ కార్యాలయం వద్ద కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం మద్యం షాపులో నిర్వహణలో 10% రిజర్వేషన్లు కల్పించడం, నాయి బ్రాహ్మణుల బార్బర్ షాపుల విద్యుత్ లో రాయితీ కల్పించడం వంటి కార్యక్రమాల నిర్వహణ పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తూ ఆయా సంఘాలవారు వేడుకలను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని వారితో కలిసి ప్రధాని నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బలహీనవర్గాల ఆశాజ్యోతి దొమ్మేటి వెంకటరెడ్డి, చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అదేవిధంగా పి. గన్నవరం మండల పరిషత్ కార్యాలయం వద్ద నుండి అధికారులు నిర్వహించిన హర్ ఘర్ తిరంగా ర్యాలీని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయా కార్యక్రమాలలో మాజీ జడ్పీ చైర్మన్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ నామన రాంబాబు, కోకన్వీనర్ దాసరి వీర వెంకట సత్యనారాయణ, ఎంపీపీ




గనిశెట్టి నాగలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ లు పెనుమాల లక్ష్మి, చిట్టూరి శ్రీనివాస్, సర్పంచ్ బొండాడ నాగమణి, నాయకులు బొంతు పెదబాబు, మట్టపర్తి రామకృష్ణ, సంసాని పెద్దిరాజు, శిరిగినీడి వెంకటేశ్వరరావు, శేరు శ్రీను, యల్లమిల్లి చిట్టిబాబు, అన్నాబత్తుల అనుబాబు, మైపాల తాతాజీ,అరిగెల సూరిబాబు, అల్లాడ రవి, తదితరులు పాల్గొన్నారు.

## క్రమ శిక్షణ కొరవడిన జనసైనికులు.

**ఏలేశ్వరం, పెన్ పవర్, ఆగస్టు 11:** మండల పరిధిలో జనసైనికుల్లో క్రమశిక్షణ కొరవడింది. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కొణెదల పవన్ కళ్యాణ్ ఆశయానికి వీరు తూట్లు పొడుస్తున్నారు. ఇటీవల ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ స్థానిక పిఎసిఎస్ లో అధ్యక్షుల నియామకంలో లింగంపర్తి గ్రామానికి చెందిన జనసేన జిల్లా నాయకుడు పెంటకోట మోహన్ కు లింగంపర్తి పిఎసిఎస్ అధ్యక్షుడిగా మంగళవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ నేపథ్యంలో జనసైనికులు కరెంటు స్తంభాల పైకి ఎక్కి ఫ్లెక్సీలు కట్టే పనిలో పడ్డారు. ఒకవైపు వర్షాలు కురుస్తున్నాయి. విద్యుత్ స్తంభాల ప్రక్కకు వెళ్లడమే ప్రమాదంగా ఉన్న నేటి పరిస్థితుల్లో జన సైనికులు మాత్రం ఒకరు భుజంపై మరొకరు కరెంటు స్తంభం ఎక్కి ప్రాణాల మీదకు తెచ్చుకొనే పరిస్థితుల్లో పనిచేస్తున్నారు. జనసేన అధినేత తమల జనసైనికులకు పలుమార్లు మీడియా ద్వారా హితవు పలికారు. అభిమానానికి హద్దులు ఉండాలని, తమను నమ్ముకుని తల్లిదండ్రులు, అక్కా చెల్లెలు, సోదరులు ఉండే అనేక బాధ్యతలు నెరవేర్చాల్సిన బాధ్యత ప్రతి కుటుంబంలో ఉంటుందన్నారు. అయితే జన సైనికులు ఉత్సాహంతో అభిమానం పేరిట ప్రమాదకర పరిస్థితుల్లోకి నెట్టబడుతున్నారని, జనసేన ర్యాలీలో బైక్ రైడింగ్ లో గాని, ఉత్సవాల్లో గాని హద్దు మీరీ ప్రాణాలను లెక్కచేయకుండా పనిచేయడం హర్షించదగ్గ విషయం కాదన్నారు. దురదృష్టకర సంఘటనలు జరగకుండా ప్రతి కార్యకర్త బాధ్యతగా ఉండాలని చెబుతున్నారు. అయినప్పటికీ ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామంలో జననేత ప్రమాణ స్వీకారానికి విద్యుత్ వైర్లను కూడా లెక్క చేయకుండా స్తంభాలు ఎక్కి ఫ్లెక్సీలు కట్టడం లో జన సైనికులు తీరులో మార్పు లేదని తెలుస్తుంది. ఇకనైనా ఏపీ ట్రాన్స్కో అధికారులు కరెంటు స్తంభాలు ఎక్కుతున్న యువకులపై చర్యలు తీసుకుని, ప్రమాదాలను నివారించే చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



# పులివెందుల Vs కుప్పం.. రెండింటి మధ్య తేడా ఇదే..




**హైదరాబాద్ పెన్ పవర్:** పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల నేపథ్యంలో పొలిటికల్ హీట్ ఒక్కసారిగా పెరిగిపోయింది. వైనాట్ 175 అనే నినాదంతో గత ఎన్నికల ముందు జోరుచూపిన మాజీ సీఎం జగన్ కు వైనాట్ పులివెందులతో సమాధానం చెప్పాలని అధికార కూటమి తెగ ప్రయత్నాలు చేస్తోంది. కేవలం ఒక్క జడ్పీటీసీ పదవి కోసం యావత్ ప్రభుత్వ యంత్రాంగం పులివెందులపై స్పెషల్ ఫోకస్ చేసిందని అంటున్నారు. ఓ చిన్న మండల స్థాయి పదవి కోసం ఇంతలా కష్టపడాలనే ప్రశ్న వినిపిస్తోంది. అయితే గత ఎన్నికలకు ముందు జగన్ నినాదం వైనాట్ 175కు ప్రధాన కారణం కుప్పంలో స్థానిక ఎన్నికల్లో వైసీపీ గెలుపొందడం. ప్రధానంగా కుప్పం మున్సిపాలిటీని అప్పట్లో చేజిక్కించుకున్న వైసీపీ అసెంబ్లీ ఎన్నికల్లో చంద్రబాబును ఓడిస్తామని ప్రతినబూనింది. అయితే గత ఎన్నికల్లో సీన్ రివర్స్ అవడంతో ఇప్పుడు అధికార కూటమి ఆపరేషన్ పులివెందులకు అధిక ప్రాధాన్యమిస్తోంది. దీంతో పులివెందుల %ఎం% కుప్పంపై రెండు తెలుగు రాష్ట్రాల్లో చర్చ జరుగుతోంది.

పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో ఎలాగైనా విజయం సాధించాలని అధికార కూటమి పంతం పట్టడంతో ఈ ఎన్నికకు ఎక్కడ లేని ప్రాధాన్యం ఏర్పడింది. వాస్తవానికి టీడీపీ ఎప్పుడు అధికారంలో ఉన్నా ఈ స్థాయిలో పులివెందులలో గెలుపు కోసం ప్రయత్నాలు చేయలేదని పరిశీలకులు చెబుతున్నారు. 45 ఏళ్ల టీడీపీ చరిత్రలో పులివెందులలో పాగా కోసం ఆ పార్టీ గట్టిగా పోరాడలేదు. ఇక గత 30 ఏళ్లలో స్థానిక సంస్థల్లో పోటీకి నామినేషన్ కూడా దాఖలు చేయలేదు. కానీ తొలిసారిగా ఏడాది పదవీకాలం ఉన్న జడ్పీటీసీ పదవి కోసం సర్వశక్తులు ప్రయోగిస్తోంది. దీనికి చాలా రాజకీయ కారణాలు ఉన్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రధానంగా 2021 నవంబరులో జరిగిన కుప్పం మున్సిపల్ ఎన్నికల్లో ఓటమికి ప్రతీకారంగా టీడీపీ పులివెందులలో సత్తా చాటాలని భావిస్తోందని చెబుతున్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పం టీడీపీకి కంచుకోట. అయితే 2019లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వైసీపీ రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల్లో ఏకపక్ష గెలుపు కోసం ప్రయత్నించింది. ఆ సమయంలో వైసీపీ నేతలు వ్యవహరించిన తీరుపై అనేక విమర్శలు వచ్చినా, ఎన్నికల్లో భారీ విజయంతో అవన్నీ పటాపంచలైనట్లు చెబుతున్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత నియోజకవర్గాన్ని సైతం వైసీపీ నేతలు విడిచిపెట్టలేదు. కుప్పంలో చంద్రబాబు పట్టుకోల్పోయారు అన్న విషయాన్ని తెలియజేయాలనే ఉద్దేశంతో కుప్పం మున్సిపాలిటీలో వైసీపీని గెలిపించుకున్నారు. ఈ క్రమంలో అప్పట్లో ఎలాంటి విమర్శలు వచ్చినా నాటి ప్రభుత్వ పెద్దలు లెక్కచేయలేదు. దీంతో నాటి పెద్దలకు రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలని అదే వ్యూహాన్ని పులివెందులల్లో అమలు చేయాలని టీడీపీ కూటమి పెద్దలు కుతూహలం ప్రదర్శిస్తున్నారు. అయితే కుప్పం, పులివెందుల నియోజకవర్గాలకు చాలా తేడాలు ఉన్నవిషయాన్ని ప్రభుత్వ పెద్దలు విస్మరిస్తున్నారని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు.

కుప్పం ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత నియోజకవర్గమైనా.. అక్కడ చంద్రబాబు కుటుంబం ఎవరూ ఉండరని, అదే సమయంలో ఆ నియోజకవర్గం మొత్తం బీసీల ప్రభావం ఎక్కువగా ఉంటుందని అంటున్నారు.

ఆ నియోజకవర్గంలో చంద్రబాబు వరకు ఒకలా ఫలితాలు ఉంటే, మిగతా ఎన్నికల్లో పరిస్థితులు వేరుగా ఉంటాయని అంటున్నారు. కుప్పం నియోజకవర్గం వరకు స్థానిక ఎన్నికల్లో టీడీపీతోపాటు మిగతా పార్టీల ప్రభావం గతంలో కనిపించేదని గుర్తు చేస్తున్నారు. కానీ, ఇదే సమయంలో పులివెందులలో పరిస్థితులు అందుకు పూర్తి భిన్నమని గుర్తు చేస్తున్నారు. పులివెందుల నియోజకవర్గంలో ఎక్కువగా మాజీ సీఎం జగన్మోహనరెడ్డి సొంత సామాజిక వర్గం ప్రభావం చూపుతుందని, గత కొన్ని దశాబ్దాలుగా జరుగుతున్న ఎన్నికల్లో వైఎస్ కుటుంబం తప్ప వేరే వారి ఆధిపత్యం ఇక్కడ లేదని చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో 2021 ఎన్నికల నాటి చేదు అనుభవానికి ప్రతీకారం తీర్చుకోడానికి పులివెందుల సరైన వేదిక కాదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ లెక్కలు గమనించిందో లేదో కానీ, టీడీపీ ఎన్నికల కదన రంగంలో దూకడంతో పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక రసవత్తరంగా మారిందని అంటున్నారు.

# ఢిల్లీలో సంచలనం.. విపక్ష ఎంపీలపై లాఠీ చార్జీకి యత్నం!?



**హైదరాబాద్ పెన్ పవర్:** దేశ రాజధాని ఢిల్లీలో కనీ వినీ ఎరుగని సంచలనం చోటు చేసుకుంది. ఏకంగా ఎంపీలపైనే పోలీసులు లాఠీలు ఝుళిపించేందుకు సిద్ధపడడం.. తీవ్ర వివాదంగా మారింది. అయితే.. ఉన్నతస్థాయి అధికారుల ఆదేశాలతోనే తాము లాఠీలను ఎత్తాల్సి వచ్చిందని పోలీసులు చెబుతున్నారు. ఈ ఘటనలో ఎవరిపైనా లాఠీలతో దాడి చేయకపోయినా.. ప్రజాప్రతినిధులను లాఠీలతో చెదరగొట్టే ప్రయత్నం చేయడం.. వారిని బెదిరించే ప్రయత్నం చేయడం మాత్రం స్వతంత్ర భారత చరిత్రలో ఇదే తొలిసారి కావడం గమనార్హం.

**ఏం జరిగింది?**

కేంద్ర ఎన్నికల సంఘానికి, కాంగ్రెస్‌కు మధ్య ఓటర్ల జాబితా, నకిలీ ఓటర్ల తొలగింపు, సీసీ టీవీ ఫుటేజీ ఇవ్వకపోవడం, ఒకే వ్యక్తి పలు రాష్ట్రాల్లో ఓట్లు వేయడం.. ఇలా.. అనేక అంశాలపై వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘంపై పలు ఆరోపణలు చేశారు. ఇదేసమయంలో ఎన్నికల సంఘం జాబితాలను కూడా ఆయన ప్రదర్శించారు. వీటిలో లోపాలను ఎండగట్టారు. వీటికి సమాధానం చెప్పాలని కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి పట్టు బడుతోంది. అయితే.. రాహుల్ చేసిన ఆరోపణలకు ఆధారాలు చూపాలంటూ.. కర్ణాటక ఎన్నికల సంఘం ప్రధానాధి కారి నోటీసులు జారీ చేశారు. దీంతో వివాదం మరింత ముదిరింది. తాజాగా పార్లమెంటు నుంచి ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయం వరకు ఇండియా కూటమి ఎంపీలు.. సుమారు 302 మంది రాహుల్‌గాంధీ నేతృత్వంలో పాదయాత్ర చేపట్టారు. అయితే.. దీనికి అనుమతి లేదని.. ఆది నుంచి ఢిల్లీ పోలీసులు.. చెప్పుకొచ్చారు. అంతేకాదు.. పార్లమెంటు నుంచి ఎన్నికల సంఘం కార్యాలయం వరకు ఉన్న దారిలో (సుమారు కిలో మీటరున్నర) భారీ ఎత్తున బారికేడ్లు పెట్టారు. ముళ్ల కంచెలు కూడా వేశారు.

అయితే.. విపక్ష ఎంపీలు వీటిని సైతం దాటుకుని ఎన్నికల సంఘం కార్యాలయానికి పరుగులు పెట్టారు. ఈ క్రమంలో నలుగురు కానిస్టేబుళ్లు.. ఎంపీలపై లాఠీలతో విరుచుకుపడేందుకు పరుగులు పెట్టారు. అయితే.. ఎక్కడా కొట్టకపోయినా.. ఈ వ్యవహారం జాతీయ మీడియాలో పెద్ద ఎత్తున హైలెట్ అయింది. ఈ పరిణామాలపై విపక్షం మరింత మండిపడింది. ఏకంగా ఎంపీలపైనే లాఠీ చార్జీకి ప్రయత్నిస్తారా? అంటూ.. నిప్పులు చెరిగింది. అయితే.. సదరు కానిస్టేబుళ్లను సస్పెండ్ చేస్తున్నట్టు ఢిల్లీ డీజీపీ ప్రకటించారు.

# ‘బిగ్ బాస్’ పాత్రపై స్పష్టమైన ఆధారాలు.. రెండో చార్జిషీటులో సంచలన విషయాలు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీ మద్యం స్కాంపై దర్యాప్తు చేస్తున్న సిట్ సోమవారం ఏసీబీ కోర్టులో రెండో చార్జిషీటు దాఖలు చేసింది. గత నెలలో ప్రైమరీ చార్జిషీటును సమర్పించిన సిట్ తాజాగా రెండో చార్జిషీటును కోర్టుకు అందజేసింది. ఇందులో కీలక నిందితులు ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్ప పాత్రపై పూర్తి వివరాలను నివేదించింది. అంతేకాకుండా అంతిమ లబ్ధిదారుగా చెబుతున్న ‘బిగ్ బాస్’ పాత్రపైనా ప్రస్తావన తీసుకువచ్చింది. స్కాంపై దర్యాప్తు కొనసాగుతోందని మరో చార్జిషీటు దాఖలు చేస్తామని సిట్ అధికారులు వెల్లడించారు.నాటి ముఖ్యమంత్రి కార్యాలయ పర్యవేక్షణలోనే మద్యం స్కాం జరగిందని సిట్ ఆరోపణలు చేసింది. సుమారు 200 పేజీలతో తయారు చేసిన చార్జిషీటులో అనేక ముఖ్యమైన అంశాలను ప్రస్తావించింది. నిందితులు ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్ప కాల్ డేటా రికార్డులను గూగుల్ టేక్ అవుట్ సమాచారం, ల్యాప్ టాప్ లో భద్రపరిచిన వివరాలను చార్జిషీటులో సిట్ అధికారులు వెల్లడించారు. బిగ్ బాస్ ఆదేశాల మేరకే మద్యం విధానంలో మార్పులు చేశారని, సిండికేట్ సమావేశాలు, ముడుపుల వ్యవహారాల్లో నిందితులు ముగ్గురి పాత్ర ఉందని తేల్చిచెప్పింది. ముడుపులను ఎలా సేకరించాలి? ఎక్కడ దాచాలి, నల్లధనాన్ని చలామణీలోకి తేవడం ఎలా వంటి విషయాలపై బాలాజీ గోవిందప్ప సూచనలు, సలహాలిచ్చినట్లు సిట్ ఆరోపణలు చేసింది.

మద్యం విధానం రూపకల్పనలో ధనుంజయరెడ్డి అడుగడుగునా జోక్యం చేసుకున్నారని చార్జిషీటులో పొందుపరిచిందని చెబుతున్నారు. మద్యం ముడుపులు ఎవరి నుంచి ఎంత తీసుకున్నారన్న విషయాలను కూడా ధనుంజయరెడ్డి పర్యవేక్షించేవారని సిట్ నివేదికలో ప్రస్తావించింది. కేసులో సహ నిందితులైన విజయసాయిరెడ్డి, మిథున్ రెడ్డితో మిగిలిన ముగ్గురు నిందితులు తరచూ ఫోన్ మాట్లాడిన వివరాలను కూడా సేకరించినట్లు సిట్ అధికారులు చెప్పారు. అంతేకాకుండా లిక్కర్ సిండికేట్ సమావేశాలకు ధనుంజయరెడ్డి పలుమార్లు హాజరైనట్లు గూగుట్ టేకవుట్ సమాచారం ఆధారంగా నిర్ధారించినట్లు సిట్ అధికారులు చార్జిషీటులో తెలిపారు. కమీషన్ గా వసూలు చేసిన డబ్బులో కొంత మొత్తం ధనంజయరెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి వెనకేసుకున్నట్లు సిట్ చార్జిషీటులో వివరించింది. ఈ మొత్తాన్ని బినామీ పేర్లతో పెట్టుబడులు పెట్టారని వాటికి సంబంధించిన సాక్ష్యాలను కోర్టు దృష్టికి తీసుకువెళ్లింది.

గత నెల 19న 305 పేజీలతో తొలి చార్జిషీటు దాఖలు చేసిన సిట్ ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డి ద్వారా ముడుపులు మిథున్ రెడ్డి, విజయసాయిరెడ్డి చేరాయని ఆరోపించింది. ఇప్పుడు రెండో చార్జిషీటులో మిథున్ రెడ్డి, విజయసాయిరెడ్డి నుంచి బాలాజీ గోవిందప్ప ద్వారా బిగ్ బాస్ కు చేరినట్లు సిట్ స్పష్టం చేసింది. దీంతో సిట్ తదుపరి చర్యలు రాజకీయంగా ఆసక్తికరంగా మారాయి. మద్యం కేసులో అంతిమ లబ్ధిదారుగా భావిస్తున్న బిగ్ బాస్, మాజీ సీఎం జగన్ ను విచారణకు పిలుస్తారా? లేదా? అన్న చర్చ జరుగుతోంది.

# ట్రంప్ కు సాయిరెడ్డి ఏసేశాడు.. బాగా ఏసేశాడు..



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ కీలక నేతగా, ఎంపీగా వ్యవహరించిన విజయసాయిరెడ్డి రాజకీయాలకు గుడ్‌బై చెప్పినా, సోషల్ మీడియా వేదిక ‘ఎక్స్’లో మాత్రం ఇంకా చురుగ్గా కొనసాగుతున్నారు. తరచుగా జాతీయ, అంతర్జాతీయ అంశాలపై స్పందిస్తూ, ప్రభుత్వాల నిర్ణయాలపై సూటిగా కామెంట్లు చేస్తూ ఉంటారు. తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌పై చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారాయి.ఇటీవల పాకిస్తాన్ ‘ఆపరేషన్ సిందూర్’లో భారత్‌పై గెలిచామని ప్రకటించుకోవడానికి, తమ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌ను ఫీల్డ్ మార్షల్‌గా ప్రమోట్ చేసింది. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న మునీర్, భారత్‌పై అణు దాడి హెచ్చరికలు జారీ చేయడం, “భారత్ మాత్రమే కాదు, సగం ప్రపంచాన్ని నాశనం చేస్తాం” అంటూ వ్యాఖ్యానించడం తీవ్ర విమర్శలకు దారితీసింది.ఇదిలా ఉండగా భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు 50% ఆంక్షలు విధించిన ట్రంప్, భవిష్యత్తులో పాకిస్తాన్ నుంచి కూడా చమురు కొనవచ్చని సంకేతాలు ఇవ్వడం, అలాగే పాక్‌తో చమురు ఒప్పందం కుదుర్చుకోవడం, భారత్‌కు వ్యతిరేకంగా పాక్‌ను బలోపేతం చేసే ప్రయత్నంగా భావిస్తున్నారు. అంతేకాక, ట్రంప్ ఇప్పటికే రెండోసారి మునీర్‌ను పిలిపించి సమావేశాలు జరిపిన విషయం తెలిసిందే.ఈ పరిణామాల నేపథ్యంలో విజయసాయిరెడ్డి ఎక్స్‌లో చేసిన ట్వీట్ చర్చనీయాంశమైంది. పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ నిర్లక్ష్యమైన అణు బెదిరింపులు ఆ దేశాన్ని ఎందుకు నిరాయుధీకరించాలో రుజువు చేస్తున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. తుపాకీ పట్టుకున్న కోతి లాంటి ఈ పరిస్థితి ప్రమాదకరమని, ఊహించలేనిదని అన్నారు. ట్రంప్ నిజంగా నోబెల్ శాంతి బహుమతి కోసం ప్రయత్నిస్తుంటే, పాకిస్తాన్‌ను అణ్వాయుధాల నుండి విముక్తి చేయించాలని సలహా ఇచ్చారు. అలా చేస్తే భారతదేశం సంతోషంగా ట్రంప్‌ను నోబెల్‌కు నామినేట్ చేస్తుందని అన్నారు.విజయసాయిరెడ్డి వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పాక్ అణు ఆయుధాల భయం, అంతర్జాతీయ శాంతి పరిస్థితులపై ఆయన చేసిన పోలికలు, ట్రంప్‌పై విసిరిన వ్యంగ్య బాణాలు నెటిజన్లలో చర్చకు దారి తీశాయి.

# 90 ఏళ్ల వయసులో లాయర్ గా మారిన తల్లి.. కారణం ఇదే..



**హైదరాబాద్ పెన్ పవర్:** సృష్టిలో కల్తి కానిది తల్లిప్రేమ ఒక్కటే. అమ్మ ప్రేమకు ఆద్యాంతాలు లేవు. తన సంతానం తనను పట్టించుకోకున్నా.. తల్లి మాత్రం తన కూతురు, కొడుకును కంటికి రెప్పలా కాపాడుకుటుంది. ఎక్కడో ఒక చోట ఏదో ఒక చెప్పుకోలేని సమస్య ఎదురైతే తప్ప తల్లి తన పిల్లలను విడిచిపెట్టి ఉండలేదు. తన పిల్లలను కాపాడుకునేందుకు ఎంతదూరానికైనా వెళ్తుంది.., ఎవరితోనైనా కొట్లాడుతుంది. కట్టుకున్నోడిని చివరికి తనను కన్నోళ్లను కూడా తను కన్నోళ్ల కోసం దూరం చేసుకుంటుంది. తల్లి ప్రేమను కొలిచేందుకు కొలమానాలు ఉంటాయా..? తండ్రి కుటుంబాన్ని నడిపిస్తున్నా.. సంతానానికి వండి పెట్టి పాలన బాధ్యతలు చూసుకునేది అమ్మే. అందుకే తల్లికి పిల్లల అటాచ్ ఎక్కువగా ఉంటుంది.

**చివరి మజిలీ వరకు ఉంటారని ఆశ..**

తను చనిపోయే వరకు తన కొడుకైనా.. కూతురైనా.. తన వద్ద ఉండి చివరి మజిలీ దాటించాలని ప్రతి తల్లిదండ్రి కోరుకుంటారు. అందుకే తన పిల్లలను చిన్నతనం నుంచి వాళ్లు ప్రయోజకులు అయ్యేంత వరకు కంటికి రెప్పలా కాపాడుకుంటారు. ప్రయోజకులుగా మారిన పిల్లల వద్ద ఉంటూ మనుమళ్లు, మనుమరాళ్లతో గడుపుతూ తమ శేష జీవితం కొనసాగిస్తారు. ఇవన్నీ ప్రకృతి పరంగా జరిగేవే.. కానీ కొన్ని కొన్ని జీవిత చరమాంకంలో కన్నీళ్లను తెచ్చిపెడతాయి. తన కొడుకు కోసం ఒక తల్లి పడే ఆవేదన గురించి తెలుసుకుంటే కన్నీళ్లు కలుగకమానదు.

**కొడుకును కోర్టులో చూసి షాక్..**

తూర్పు చైనాలో జెఝియాంగ్ కు ప్రావిన్స్ కు చెందిన వ్యక్తి లిన్ పై తన బిజినెస్ పార్ట్నర్ కేసు వేశాడు. ఈ కేసులో చిక్కుకున్న తన కుమారుడిని కాపాడాలని పట్టుబట్టింది తల్లి. లిన్ కు లాయర్ ఉన్నా కూడా కొడుకు కేసును తానే వాదిస్తానని 90 ఏళ్ల వయస్సులో న్యాయ పుస్తకాలను తిరగేస్తుంది. న్యాయ కోవిదులను కలిసి సూచనలు తీసుకుంటుంది. లైబ్రరీల్లో పుస్తకాలను, గత కోర్టుల తీర్పులను పరిశీలిస్తుంది. ఆరోగ్యం గురించి ఆలోచించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నా.. దాన్ని పట్టించుకోవడం లేదు. మొదటి సారి కోర్టు హాల్ కు సంకెళ్లతో వచ్చిన కొడుకను చూసి కిందపడిపోయింది. హాస్పిటల్ కు తీసుకెళ్లాలని న్యాయమూర్తి సూచించానా.. వారించి తనకు ఏం కాలేదని తన కొడుకును చూసి ఆందోళనకు గురైనట్లు చెప్పుకచ్చింది. 2003 నుంచి ఇప్పటికీ ఆమె తన కొడుకును విడిపించుకునేందుకు శాయశక్తులా ప్రయత్నాలు చేస్తుంది.

# ఆ నేతలు నన్ను అవమానిస్తున్నారు.. రాజగోపాల్ రెడ్డి సంచలన పోస్ట్..



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్రంలో రాజగోపాల్ రెడ్డి అత్యంత ఆదరణ కలిగిన నేత. మునుగోడు ఎమ్మెల్యేగా కొనసాగుతున్న ఆయన వివాదాస్పద వ్యాఖ్యలకు కేంద్ర బింధువు. కోమటి రెడ్డి బ్రదర్స్ లో ఒకరైన రాజగోపాల్ రెడ్డి గతంలో రేవంత్ పై నోరు పారేసుకున్నారు. తాను రేవంత్ అధ్యక్షుడిగా ఉండగా పని చేయనని పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరారు. బైపోల్ ను ఎదుర్కొన్న ఆయన ఘోరంగా ఓటమిపాలయ్యారు. ఆ తర్వాత 2023లో అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలో చేరి మునుగోడు నుంచే పోటీ చేసి విజయం సాధించారు. తనకు మంత్రి పదవి ఇస్తామని వాగ్ధానం చేశారు అందుకే మళ్లీ సొంత పార్టీలోకి వచ్చానని చెప్పుకచ్చారు రాజగోపాల్ రెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత కేబినెట్ విస్తరణలో రాజగోపాల్ రెడ్డికి స్థానం లభించలేదు. దీంతో ఆయన చాలా సార్లు చాలా సమావేశాల్లో తన నిరసనను తెలిపారు. ఆయన ప్రెస్ మీట్ పెడితే చాలు ఏదో ఒక కాంట్రవర్సీ ఉంటుందని పార్టీ నాయకులు తలలు పట్టుకునే వారు.

**మంత్రి పదవి వాస్తవమేనన్న భట్టి..**

రేవంత్ కేబినెట్ లో రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామన్న మాట వాస్తవమేనని, కానీ పార్టీ అంతర్గత నిర్ణయం, సామాజిక సమీకరణల వల్ల ఇవ్వలేకపోయామని ఇటీవల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. భట్టి విక్రమార్క వ్యాఖ్యలను ఎమ్మెల్యే ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. ఈ విషయం అందరికీ తెలిసేలా చెప్పడంపై భట్టికి ధన్యవాదాలు చెప్పారు. తనకు మంత్రి పదవి రాకుండా ఉండేందుకు ముఖ్య నేతలు అడ్డుపడుతున్నారని, తనను అవమానిస్తున్నారని ఆరోపించారు. తాను మంత్రి పదవి కోసం చూడడం లేదని, ఒక వేళ మంత్రి అయితే నా నియోజకవర్గం సమస్యలను మరింత వేగంగా పరిష్కరిస్తానని, అందుకే మంత్రి కావాలని కోరుకుంటున్నట్లు ఆయన వివరిస్తూ.. భట్టికి ఎక్స్ వేధికగా ధన్యవాదాలు చెప్పారు.

**నియోజకవర్గానికే మేలు జరుగుతుందని పోస్ట్..**

ఏది ఏమైనా మనుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఎక్స్ వేదికగా చేసిన పోస్ట్ తో మారోసారి వార్తల్లోకెక్కారు. తనకు మంత్రి పదవి ఇస్తే నియోజకవర్గానికే మేలని చెప్పుకచ్చిన ఆయన తనపై తన సొంత పార్టీ పెద్దలు అనుసరిస్తున్న ధోరణిని ఎండగట్టారు.

# రతన్ టాటా ఉంటే పరిస్థితి వేరేగా ఉండేది



**హైదరాబాద్ పెన్ పవర్:** అహ్మదాబాద్‌లో జూన్ 12న జరిగిన ఎయిర్ ఇండియా AI171 విమాన ప్రమాదం దేశ చరిత్రలోనే అత్యంత విషాదకర ఘటనలలో ఒకటిగా నిలిచింది. సర్దార్ వల్లభభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి లండన్ వెళ్లాల్సిన ఈ విమానం టేకాఫ్ అయిన కొన్ని సెకన్లకే కుప్పకూలి, 260 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇందులో 229 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బంది, కింద ఉన్న మరో 19 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు.ప్రమాద బాధిత కుటుంబాలకు పరిహారం అందడంలో జాప్యం జరుగుతోందని, దీనిపై అమెరికా న్యాయవాది మైక్ ఆండ్రూస్ స్పందించారు. ఆయన మాట్లాడుతూ, "రతన్ టాటా ఈరోజు జీవించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. ఆయన నైతిక విలువలు, ఉద్యోగుల పట్ల చూపే శ్రద్ధ, బాధితుల పట్ల కనబరిచే దయ.. ఇవి అందరికీ తెలుసు. బాధిత కుటుంబాలు ఇంత ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉండేది కాదు" అని అన్నారు.ఆండ్రూస్ ప్రస్తుతం ప్రమాదంలో మరణించిన 65 కుటుంబాల తరఫున పరిహారం కోసం న్యాయపోరాటం చేస్తున్నారు. ఒక ఉదాహరణగా వయసుపైబడి మంచాన పడి ఉన్న ఓ తల్లి, తన ఒక్కగానొక్క కొడుకు సంపాదన మీద ఆధారపడి బతుకుతున్న పరిస్థితిని ప్రస్తావించారు. ఆ కొడుకు ప్రమాదంలో మరణించగా, ఇప్పటివరకు ఆమెకు ఎలాంటి పరిహారం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఎయిర్ ఇండియా, బాధిత కుటుంబాలకు కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా అందజేస్తామని, అలాగే ప్రమాదంలో దెబ్బతిన్న బీజే మెడికల్ కాలేజీ హాస్టల్‌ను తిరిగి నిర్మిస్తామని హామీ ఇచ్చింది. జూలైలో తాత్కాలిక పరిహారంగా 25 లక్షలు 147 కుటుంబాలకు, అలాగే నేలపై మరణించిన 19 కుటుంబాలకు ఇచ్చింది. అయితే ఈ మొత్తాన్ని తుది పరిహారం నుంచి మినహాయిస్తామని ప్రకటించింది. పరిహారం అందడంలో ఆలస్యంతో బాధిత కుటుంబాలు కోర్టు శరణు చేరాయి. ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (%ూూ×దీ%) ప్రాథమిక నివేదిక ప్రకారం, టేకాఫ్ తర్వాత ఇంధన కంట్రోలర్ స్విచ్‌లు ఒక్క సెకనుకు ఆగిపోవడంతో ఇంజిన్‌లకు ఇంధన సరఫరా నిలిచిపోయింది. దాంతో రెండు ఇంజిన్లు గాల్లోనే ఆగిపోయి, కేవలం 32 సెకన్లలో విమానం కూలిపోయింది. పైలట్ల మధ్య ఇంధన స్విచ్‌పై సంభాషణ జరిగినప్పటికీ, అప్పటికే పరిస్థితి అదుపులోకి రాలేదు. మైక్ ఆండ్రూస్ మాట్లాడుతూ, %ఖీూణజుజ% (ఫుల్లీ ఆథారిటీ డిజిటల్ ఇంజిన్ కంట్రోల్ ) సిస్టమ్ లోపం కారణమని తేలితే, బోయింగ్ కంపెనీపై అమెరికాలో ఉత్పత్తి బాధ్యత కేసు వేయవచ్చని తెలిపారు. లేకపోతే ఎయిర్ ఇండియాదే బాధ్యత అవుతుందని, మాంట్రియాల్ కన్వెన్షన్ ప్రకారం పరిహారం చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. రెండు పక్షాలకూ బాధ్యత వస్తే, పరిహారం అంశం మరింత సంక్లిష్టంగా మారే అవకాశం ఉందని సూచించారు. ఈ ఘటన, సాంకేతిక లోపాలు – నిర్వహణలో నిర్లక్ష్యం ఎంత ఘోరమైన పరిణామాలకు దారితీస్తాయో మరోసారి గుర్తు చేసింది. అదే సమయంలో, రతన్ టాటా వంటి నైతిక విలువలు కలిగిన నాయకత్వం ఉంటే, బాధిత కుటుంబాల బాధ కొంతైనా తక్కువయ్యేదనే అభిప్రాయం వెలువడుతోంది.

# పవన్ జీ... పట్టించుకోండి జీ!



**హైదరాబాద్ పెన్ పవర్:** పిఠాపురం పవన్ కళ్యాణ్ కి ఎంతో స్పెషల్. ఎందుకంటే ఆయనను తొలిసారి ఎమ్మెల్యేగా చేసిన అసెంబ్లీ నియోజకవర్గంగా ఉంది. 2019లో మొదటిసారి సార్వత్రిక ఎన్నికల బరిలోకి తన పార్టీని దించిన పవన్ కళ్యాణ్ తాను ఎలాగైనా అసెంబ్లీకి వెళ్ళాలని అనుకున్నారు. అందుకే ఆయన రెండు అసెంబ్లీ సీట్లకు పోటీ చేశారు. అందులో ఒకటి విశాఖ జిల్లాలోని గాజువాక అయితే రెండు పశ్చిమ గోదావరి జిల్లాలోని భీమవరం. అయితే ఈ రెండు చోట్ల ఓడిన పవన్ ని జనసేనను నేనున్నాను అని ఆదరించి అక్కున చేర్చుకున్న అసెంబ్లీ నియోజకవర్గం పిఠాపురం.

**అదే శాశ్వతం నియోజకవర్గంగా :**
పవన్ రాజకీయాల్లో ఉన్నంతకాలం పిఠాపురం నే తన శాశ్వత నియోజకవర్గంగా చేసుకుంటారు అని అంతా గట్టిగా నమ్ముతున్నారు. జనసైనికులు అయితే పవర్ కేరాఫ్ పిఠాపురం అని కూడా ఎపుడో డిసైడ్ అయ్యారు. అటువంటి పిఠాపురంలో పవన్ గెలిచిన తరువాత జనసేన రాజకీయ బలం కూడా పెరిగింది. దాంతో పవన్ సొంత సీటుని కంచుకోటగా మార్చాలని జనసేన నాయకులు సైతం తగిన వ్యూహాలను రచిస్తున్నారు. అయితే జనసేన పదిహేను నెలల పనితీరు మీద జనాలలో ఏ రకమైన స్పందన ఉంది అన్నదే ఇపుడు చర్చగాఉంది.

**గ్రౌండ్ లెవెల్ రియాలిటీ ఇదేనా :**
గ్రౌండ్ లెవెల్ లో ఎక్కువగా వినిపిస్తున్న మాట ఇదే అని అంటున్నారు. పవన్ జీ ముందుగా పిఠాపురాన్ని పట్టించుకోండి అని ప్రజలు కోరుతున్నారని చెబుతున్నారు. అంతే కాదు వివిధ రకాలైన స్థానిక సమస్యల మీద వారు ఆవేదన సైతం వ్యక్తం చేస్తున్నారు అని అంటున్నారు. కాకినాడ మున్సిపాలిటీ పరిధిలో పేరుకుపోయిన సమస్యల పట్ల జనంలో అయితే అసహనం వ్యక్తం అవుతోంది అని అంటున్నారు. దానికి తాజాగా ఒక వార్డు ప్రజానీకం వెళ్ళబుచ్చిన మనోభావాలే ఉదాహరణ అంటున్నారు.

**మా దుస్థితి ఇదీ అంటూ :**
తాజాగా పిఠాపురం మున్సిపాలిటీ లోని 28వ వార్డు ప్రజలు అయితే తమ వద్దకు వచ్చిన మున్సిపల్ అధికారిని చుట్టుముట్టి మరీ అనేక ఫిర్యాదులే చేశారు. తమ బాధను కూడా వారు వ్యక్తం చేశారు. తాము సమయానికి సకాలంలో పన్నులు కడుతున్నామని వారు గుర్తు చేస్తున్నారు. అయినా తమకు ఏమిటీ ఈ దుస్థితి అని ప్రశ్నిస్తున్నారు. మున్సిపల్ ఏఈని అయితే వారు ఏకంగా నిర్బంధించి మరీ ప్రశ్నల వర్షం కురిపించారు. తాము గత కొంతకాలంగా మురికి నీటిలోనే ఉంటున్నామని కూడా వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**అధికారులు పాలకుల మీదనే :**
తమ సాధక బాధకాలను అధికారులు పాలకులు కనీసంగా కూడా చూడరా అని ఆ వార్డు జనాలు అయితే మండిపడుతున్నారు. ఇక ఉప ముఖ్యమంత్రిగా తమ నియోజకవర్గానికి చెందిన వారు తాము ఓటేసి గెలిపించిన పవన్ కళ్యాణ్ ఉండడం సంగతి ఎలా ఉన్నా ముందు ఆయన ఒక ఎమ్మెల్యేగా ఉండాలని వారు గట్టిగా కోరుతున్నారు. తొలుత పవన్ ఎమ్మెల్యేగా తనను ఎన్నుకున్న ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గానికి న్యాయ్మ్ చేస్తూ అభివృద్ధి చేయాలని కూడా వారు కోరుతున్నారు. ఇక స్థానికంగా ఉన్న జనసేన నేతలు అయితే చాలా మంది ఫోటోలకే పరిమితం అవుతున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఫోకస్ పెట్టాల్సిందేనా :**
ఢిల్లీకి రాజు అయినా తల్లికి కొడుకే అని అంటారు. ఎంతటి ఉన్నత పదవుల్లో ఉన్నా ప్రజా ప్రతినిధిగా ముందు ఎవరైనా ఒక స్థానం నుంచి గెలవాల్సిందే. అలా చూస్తే తాము గెలిచిన సీటు పదిలంగా ఉంటే అన్నీ బాగా ఉంటాయి. అలాంటి పునాది లాంటి పిఠాపురం సీటు విషయంలో పవన్ కళ్యాణ్ మరింత ఫోకస్ పెట్టాల్సి ఉందని ఆ వార్డు ప్రజలు వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలను బట్టి అర్థం అవుతోంది అంటున్నారు. తమ సమస్యలు ఇవీ అని జనాలు చెబుతున్నారు. అధికారులు ఎన్నుకున్న వారు న్యాయం చేయాలని కోరుతున్నారు. మరి పిఠాపురాన్ని జనసేనానికి కంచుకోటగా చేస్తామని చెబుతున్న జనసైనికులు సైతం రంగంలోకి దిగి ప్రజా సమస్యల పరిష్కారానికి మార్గాలు చూడాలని కోరుతున్నారు. ఏది ఏమైనా పిఠాపురం అయితే పవన్ ని పిలుస్తోంది. చూడాలి మరి జనసేన ఏ విధంగా స్పందిస్తుందో.

# తెలంగాణ అనుభవమే చంద్రబాబుకు పాఠం!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పక్క రాష్ట్రం తెలంగాణ నుంచి పాఠాలు నేర్చుకుంటున్నారా? రాజకీయ, పాలనా రంగాల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న చంద్రబాబు వేరేవారి నుంచి ఏమైనా తెలుసుకుంటారా? అంటే ఓ విషయంలో ఆయన పక్క రాష్ట్రం అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుని సరికొత్తగా ప్రయాణిస్తున్నారని అంటున్నారు. దేశంలో సీనియర్ నాయకుడైన చంద్రబాబు నుంచి ఎవరైనా, ఏదైనా తెలుసుకోవాలని కోరుకుంటారు. కానీ, చంద్రబాబు మాత్రం తెలంగాణ నుంచి నేర్చుకోవడమేంటి? అన్న ప్రశ్నకు ఆగస్టు 15 నుంచి ప్రవేశపెట్టబోతున్న స్త్రీశక్తి పథకం సమాధానం కాబోతోందని అంటున్నారు.గత ఎన్నికల్లో సూపర్ సిక్స్ హామీలు ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు వాటి అమలు దిశగా వేగంగా అడుగులు వేస్తున్నారు. ఈ ఏడాది జూన్ నెలలో తల్లికి వందనం పథకం అమలు చేయగా, అంతకుముందు ఉగాదికి దీపం–2 పథకాన్ని అందుబాటులోకి తెచ్చారు. ఇక తాజాగా అన్నదాతా సుఖీభవ కింద రైతుల అకౌంట్లలో నగదు జమ చేశారు. ఈ విధంగా మూడు హామీలను నెరవేర్చిన చంద్రబాబు ఈ నెల 15 నుంచి నాలుగో హామీగా స్త్రీశక్తి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణాన్ని అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ఈ పథకం కింద ఏడాదికి దాదాపు రెండు వేల కోట్లు వెచ్చించనున్నారు.

మిగతా సంక్షేమ పథకాలతో పోల్చితే తక్కువ ఖర్చు, ఎక్కువ ప్రచారం వచ్చే ఉచిత ప్రయాణ పథకాన్ని ఇంత ఆలస్యంగా అమలు చేయడం వెనుక చంద్రబాబు వ్యూహాలు ఉన్నాయని చెబుతున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే హడావుడిగా ఆరంభంగా ఈ పథకాన్ని అమలు చేసి అబాసు పాలుకావడం కన్నా, కాస్త సమయం తీసుకున్నా, ఎలాంటి సమస్యలు లేకుండా అమలు చేయాలని భావించడమే ఆలస్యానికి కారణంగా విశ్లేషిస్తున్నారు. ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ఇంతకు ముందు కర్ణాటక, తెలంగాణల్లో అమలు చేస్తున్నారు. ఈ రెండు రాష్ట్రాలకన్నా ముందుగా తమిళనాడు, ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత ప్రయాణాన్ని అనుమతించినా, అవి కేవలం చెన్నై, ఢిల్లీ మెట్రో నగరాలకే పరిమితం చేయడంతో పెద్దగా సమస్యలు ఎదురుకాలేదు. కానీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా రాష్ట్రవ్యాప్తంగా ఈ సేవను అందుబాటులోకి తేవడం తీవ్ర విమర్శలకు, ఎన్నో వివాదాలు, గలాటాలకు కారణమైంది. దీంతో ఈ పథకం ద్వారా మంచి పేరున్నా, ఆయా రాష్ట్రప్రభుత్వాలు అప్రతిష్టనే మూటగట్టుకున్నాయన్న ప్రచారం ఉంది. ఈ నేపథ్యంలో పక్కనే ఉన్న తెలుగు రాష్ట్రం తెలంగాణలో ఉచిత బస్సు పథకంలో ఎదురైన అనుభవాలను పాఠంగా తీసుకున్న చంద్రబాబు ఏపీలో ఆ ఇబ్బందులు ఎదురుకాకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నారని అంటున్నారు. తెలంగాణలో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన రెండు రోజుల్లోనే ఉచిత బస్సు అందుబాటులోకి తెచ్చారు. ఆ సమయంలో ముందస్తు సన్నాహాలు లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు ఎదురయ్యాయి. ఆటోడ్రైవర్ల దగ్గర నుంచి ఉచిత ప్రయాణం ద్వారా లబ్ధిపొందిన మహిళా ప్రయాణికులు వరకు అంతా నిరసన గళం వినిపించేవారు.

ఏడాదిన్నర తర్వాత ఈ పరిస్థితిలో కొంత మార్పు వచ్చినా తొలినాళ్లలో ఏర్పడిన దురాభిప్రాయం ఇప్పటికీ తొలగిపోలేదు.

దీంతో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉచిత బస్సు ప్రయాణం విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ పథకం అమలు చేస్తే ఆర్టీసీ బస్సుల్లో ఏ మేర రద్దీ పెరుగుతుందనే అంచనా వేయడంతోపాటు అందుకు తగ్గ ఏర్పాట్లు అన్నీ చేశాకే అమలు చేయాలని నిర్ణయించుకున్నారని చెబుతున్నారు. అదనపు సిబ్బందిని సమకూర్చుకోవడం, కొత్త సర్వీసులను అందుబాటులోకి తేవడం, ప్రయాణికుల మధ్య వివాదాలు లేకుండా, ప్రయాణికుల భద్రతకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా అనేక చర్యలు తీసుకుంటున్నట్లు చెబుతున్నారు. ఇందులో భాగంగా బస్సుల్లో కెమెరాలు అమర్చడంతోపాటు కండక్టర్లకు బాడీ ఓర్న్ కెమెరాలు సమకూర్చాలన్న నిర్ణయం కూడా విశేషంగా చెబుతున్నారు.కర్ణాటక, తెలంగాణల్లో ఉచిత పథకం అమలు చేసిన తొలినాళ్లలో రద్దీని సరిగా అంచనా వేయలేకపోవడం, ప్రయాణికుల భద్రతను విస్మరించడం, అదనపు సర్వీసులు లేకపోవడంతోనే ఇబ్బందులు ఎదురైనట్లు చెబుతున్నారు. ఈ సమస్యలను గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబు తన అనుభవానికి తోడుగా తెలంగాణ పాఠాలను కూడా దృష్టిలో పెట్టుకుని 'స్త్రీశక్తి' పథకాన్ని పకడ్బందీగా, వివాదాలు, సమస్యలకు ఆస్కారం లేకుండా అమలు చేయాలని భావిస్తున్నారని చెబుతున్నారు.

# 2029 ఎన్నికల్లో టీడీపీ జనసేన ఎందుకు విడిపోతాయి అంటే ?



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలుగుదేశం కూటమి మరో పదిహేనేళ్ళ పాటు కొనసాగుతుందని అలా జరగాలని పదే పదే జనసేన అధినాయకుడు ఉప ముఖ్యమంత్రి అంటూంటారు. ఏపీలో అభివృద్ధి దృష్ట్యా ఒకే ప్రభుత్వం ఉండాలని ఆయన కోరుకుంటూంటారు. అంతే కాదు ఏపీలో రాజకీయాల వల్ల కూడా వైసీపీని దూరం పెట్టేందుకు సైతం కూటమి పొత్తులను ఆయన మనసారా ఆహ్వానిస్తున్నారు అన్నది ఒక రాజకీయ విశ్లేషణ. అలాగే తెలుగుదేశం పార్టీ కూడా అంతా కలిసే మరోసారి ఎన్నికలకు వెళ్ళాలని చూస్తోంది అని అంటారు. బీజేపీకి ఏపీలో పొత్తులు ఉంటే తప్ప కమలం వికసించదు. ఈ నేపథ్యంలో కూటమి శరణ్యం అవుతోంది. మరి ఇంతలా కూటమి పటిష్టంగా ఉంటే జనసేన టీడీపీ విడిపోతాయా ఒకవేళ అదే జరిగితే ఆ అవకాశాలు ఎంతవరకు ఉన్నాయన్న చర్చ అయితే సాగుతోంది.

**అనేక రాజకీయ కారణాలు :**
రాజకీయ పార్టీల మధ్య పొత్తులు ఎపుడూ శాశ్వతం కాదు. పొత్తు ఉండాలనీ లేదు, అలాగని విడిపోకూడదని కూడా ఎక్కడా లేదు. ఏపీలో చూసినా రాజకీయ కారణాల వల్లనే పొత్తులు పెటాకులు అయ్యే సూచనలు అయితే 2029 ఎన్నికల నాటికి కచ్చితంగా ఉంటాయని అంటున్నారు. అవేమిటి అంటే జనసేన పార్టీ 21 అసెంబ్లీ సీట్లఓ 100 స్ట్రైక్ రేట్ ని సాధించింది. అలా మాకు అంతటి బలం ఆదరణ ఉందని ఆ పార్టీ నమ్మకం. అయితే జనసేన ఓటు షేర్ ఏపీ పాలిటిక్స్ లో కేవలం ఆరు శాతమే అన్నది టీడీపీ లెక్కగా ఉంది అని అంటున్నారు. ఇలా ఈ రెండు పార్టీల మధ్య వాదనలు ఉన్నాయి. ఇవి పెరిగి పెద్దవి అయ్యే అవకాశాలు అయితే చాలానే ఉన్నాయని అంటున్నారు.

**సొంతంగానే ఎన్నికలకు :**
ఇక టీడీపీలో ఇపుడు లోకేష్ యువ బృందం సందడి అధికంగా వుంది. వారి ప్రభావం సైతం చాలా కనిపిస్తోంది. పార్టీ నిర్ణయం పైన లోకేష్ ప్రాధాన్యత కూడా ఎక్కువ అని ప్రచారంలో ఉన్న మాట. ఆ విధంగా చూస్తే లోకేస్ యువ బృందం ఒక వాదనను పైకి తెస్తోంది అని అంటున్నారు. జగన్ మాదిరిగానే వచ్చే ఎన్నికల్లో సొంతంగా టీడీపీ ఎన్నికలకు పోవాలన్నదే ఆ వాదన అని చెబుతున్నారు. టీడీపీ బలమైన పార్టీ అని 2024లో సైతం సొంతంగా పోటీ చేస్తే గెలిచి వచ్చేది అని బ్రహ్మాండమైన మెజారిటీ కూడా వచ్చి ఉండేది అన్నది వారి వాదన.

**బాబు బీజేపీ అదేనా :**
మరో వైపు చూస్తే బీజేపీతో బాబు పొత్తుల ట్రాక్ రికార్డు ఒక యాంటీ సెంటిమెంట్ గా ఉంది అని అంటున్నారు. చంద్రబాబు ఒక ఎన్నికల్లో బీజేపీతో కలిస్తే మరో ఎన్నికల్లో వేరుపడతారు. లేకపోయినా కలసి పోటీ చేస్తే ఓటమి పలకరిస్తోంది. 1999లో బీజేపీతో పొత్తు పెట్టుకుని గెలిచిన బాబు 2004 నాటికి ఆ పొత్తుని కొనసాగించినా కూడా ఓటమి పాలు అయ్యారు. దాంతో బీజేపీతో పొత్తులు లేవని ప్రకటించారు. ఇక 2014 ఎన్నికల్లో నరేంద్ర మోడీతో పొత్తు పెట్టుకుని గెలిచిన బాబు 2019 నాటికి ఆ పార్టీని వీడి ఒంటరిగా పోటీ చేసి ఓటమి చెందారు. ఇపుడు 2024లో బీజేపీతో కలిశారు, గెలిచారు, కానీ 2029 నాటికి యాంటీ సెంటిమెంట్ వర్కౌట్ అయితే ఈ పొత్తులు ఉంటాయా ఉన్నా గెలుపు సాధ్యమా అన్నది చర్చగా ఉంది అంటున్నారు.

**జనసేన డిమాండ్లు భారీగానే :**
ఇక ఏపీలో టీడీపీతో పొత్తుకు ఆసక్తిని చూపిస్తున్న జనసేన వచ్చే ఎన్నికల నాటికి కచ్చితంగా 50 ఎమ్మెల్యే సీట్లకు తక్కువ కాకుండా డిమాండ్ చేస్తుంది అని అంటున్నారు. వైసీపీ నుంచి జనసేనలోకి చేరిన మాజీ మంత్రులు మాజీ ఎమ్మెల్యేల కోసం ఈ అదనపు సీట్లు కోరడం అనివార్యం అని అంటున్నారు. అంటే మొత్తం 225 అసెంబ్లీ సీట్లు పెరుగుతాయని అనుకున్నా అందులో పెరిగిన 50 అదనపు సీట్లూ జనసేనకు ఇచ్చేస్తే ఇక తమ్ముళ్ళకు కొత్త సీట్లు ఎలా అన్నది ఒక చర్చ పసుపు దళంలో ఉండనే ఉంటుంది. అంతే కాకుండా బీజేపీ సైతం వచ్చేసారి మరో 20 సీట్లు కోరితే అపుడు కేవలం 155 సీట్లకే పరిమితం అయి టీడీపీ పోటీ చేయాల్సి ఉంటుంది. ఈ రకమైన లెక్కలు పరిమితులు పరిధిలు ఇవన్నీ టీడీపీలో ఆశావహుల ఆశలను చంపేస్తాయి అని అంటున్నారు. అంతే కాదు పెరిగిన సీట్లలో మరింత మంది కొత్త వారు పార్టీకి సేవలు అందించిన వారు పోటీ చేయాలని అనుకుంటే మిత్రులకే ఏకంగా 70 సీట్లు సమర్పించుకోవడం అన్నది కుదరదు అని అంటున్నారు.

**అక్కడ పేచీతోనే అలా :**
దాంతో సీట్ల దగ్గర వచ్చే పేచీతోనే 2029 ఎన్నికల్లో మిత్రుల మధ్య విభేదాలు మొదలై అవి కాస్తా చివరికి పెటాకులకు దారి తీస్తాయని అంటున్నారు. ఒక వేళ అలా కాదు అని జనసేన అధినాయకత్వం తమకు తగ్గించిన సీట్లకు సైతం సర్దుకుపోయినా ఆ పార్టీలో అసంతృప్తి చెలరేగడం ఖాయమని అది కూడా కూటమి విజయానికి ఇబ్బందిగా మారుతుదని అంటున్నారు. ఇంకో వైపు బీజేపీకి ఎక్కువ సీట్లు ఇవ్వకపోయినా ఇబ్బంది ఇచ్చినా ఇబ్బంది ఇలా పొత్తులే సమస్యగా మారుతాయని అంటున్నారు. మొత్తానికి చూస్తే 2024 మ్యాజిక్ 2029 నాటికి రిపీట్ అయ్యే చాన్సే లేదని అని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# సునీత అంతరంగం అర్థమవుతోందా? ఆ ప్రశ్నలకు బదులిచ్చేవారు ఎవరు?



**హైదరాబాద్ పెన్ పవర్:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె వైఎస్ సునీత లేవనెత్తున్న ప్రశ్నలు మరోమారు చర్చనీయాంశంగా మారుతున్నాయి. తండ్రిని కోల్పోయి ఆరేళ్ళుగా పోరాటం చేస్తున్న తనకు న్యాయం చేసే బాధ్యతను ఎవరు తీసుకుంటారనే అంశం రాజకీయంగా ఆసక్తి రేపుతోంది. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి స్వయాన చిన్నాన్న కుమార్తె అయిన సునీత గత ఐదేళ్లు న్యాయం కోసం అలుపు ఎరుగని పోరాటం చేశారు. స్థానిక కోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు తన తండ్రి వివేకా కేసులో నిందితులకు వ్యతిరేకంగా సుదీర్ఘ న్యాయ పోరాటం చేశారు. అయితే వివేకా కేసులో విచారణ పూర్తయిందని, కోర్టు మళ్లీ ఆదేశిస్తే తిరిగి విచారణ ప్రారంభిస్తామని దర్యాప్తు సంస్థ సీబీఐ ఇటీవల సర్వోన్నత న్యాయస్థానంలో అఫిటవిట్ వేసింది. దీంతో దోషులను శిక్షించకుండానే దర్యాప్తు ముగిసిందని చెప్పడంపై తీవ్ర ఆవేదనకు గురవుతున్న వైఎస్ సునీత.. తన తండ్రిని హతమార్చిన వారిని శిక్షించాలని ప్రజలను కోరుతుండటం రాజకీయ ప్రాధాన్యంశంగా మారిందని అంటున్నారు. ఆరేళ్ల క్రితం తన నివాసంలోనే వివేకానందరెడ్డి హత్యకు గురయ్యారు. ఆయన మరణానికి తొలుత గుండెపోటుగా ప్రచారం చేసినా ఆ తర్వాత గొడ్డలిపోటుగా గుర్తించి హత్య కేసు నమోదు చేశారు. ముందు స్థానిక పోలీసులు విచారణ జరిపిన వివేకా హత్య కేసు హైకోర్టు ఆదేశాలతో సీబీఐకి బదిలీ అయింది. దీంతో దర్యాప్తు జరిపిన సీబీఐ పలువురు నిందితులను అరెస్టు చేసింది. వీరిలో కొందరికి బెయిలు కూడా మంజూరైంది. అయితే హత్యకు ప్రధాన సూత్రధారిగా సునీత అనుమానిస్తున్న కడప ఎంపీ అవినాశ్ రెడ్డికి బెయిలు మంజూరు చేయడంపై ఆమె తొలి నుంచి అసంతృప్తిగా ఉన్నారు. అవినాశ్ బెయిలు రద్దు కోసం ఎంత ప్రయత్నించినా కుదురడం లేదు. మరోవైపు అవినాశ్ రెడ్డిని రాజకీయంగా దెబ్బ కొట్టాలనే ప్రయత్నాలు సఫలం అవ్వడం లేదు.

ఈ పరిస్థితుల్లో మరోమారు వివేకా హత్య కేసును తెరపైకి తీసుకువచ్చి కడప ఎంపీ అవినాశ్ రెడ్డి ఆయన పార్టీ వైసీపీకి నష్టం చేయాలని సునీత ప్రయత్నాలు ఆరంభించారని అంటున్నారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల వేళ సొంత ఊరు వచ్చిన వైఎస్ సునీత తన తండ్రి హత్యతోపాటు అనేక అంశాలపై స్పందిస్తూ వైసీపీని ఇరుకునపెట్టే వ్యూహాన్ని అమలు చేస్తున్నట్లు చెబుతున్నారు. తన తండ్రిని సొంత వారే చంపారని తెలుసుకుని షాక్ కు గురైనట్లు చెప్పిన సునీత, తమ ముందు ఆడుకున్న చిన్న పిల్లాడు అవినాశ్ రెడ్డి తన తండ్రిని చంపిస్తాడని కలలో కూడా ఊహించలేదని రెండు రోజుల క్రితం సునీత వ్యాఖ్యానించారు. అంటే పులివెందుల ఎన్నికల నేపథ్యంలో అవినాశ్ రెడ్డిని ఇబ్బంది పెట్టడమే ఆమె ఉద్దేశంగా కనిపిస్తోందని అంటున్నారు. ఇదే సమయంలో టీడీపీ కూటమి నేతలు బీటెక్ రవి, ప్రస్తుతం వైసీపీలో ఉన్న సతీశ్ రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి తన తండ్రిని చంపారని లేఖ రాయాల్సిందిగా అవినాశ్ రెడ్డి చెప్పారని, దానికి తాను తిరస్కరించానని సునీత వెల్లడించారు.

ఇదంతా పరిశీలిస్తే, వివేకా హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని, రాజకీయంగా వారి ఉనికి లేకుండా చేయాలని సునీత భావిస్తున్నారు. ఇందుకోసం కూటమి పెద్దల అండదండలు ఆశిస్తున్నారని చెబుతున్నారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఎన్డీఏ కూటమి అధికారంలో ఉండటం, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కేంద్రంలోనూ పరపతి ఉండటంతో తన తండ్రి హత్య కేసును పునర్విచారణ జరిపేలా దర్యాప్తు సంస్థను ఆదేశిస్తారని సునీత ఆశిస్తున్నారు. అయితే ఆమె అంతరంగాన్ని కూటమి నేతలు అర్థం చేసుకున్నారో లేదో కానీ ఇంతవరకు వివేకా హత్య కేసుపై ప్రభుత్వం నుంచి ఆమెకు ఎలాంటి భరోసా దక్కలేదని చెబుతున్నారు.

# 2027 ప్రపంచకప్‌లో రోహిత్ ఆడాలి..

## అది అతడి కల: చిన్ననాటి కోచ్ దినేశ్ లాడ్

- 2027 వన్డే ప్రపంచకప్‌లో రోహిత్ శర్మ కచ్చితంగా ఆడాలన్న దినేశ్ లాడ్
- ప్రపంచకప్ గెలవాలన్నది రోహిత్ కల అని వెల్లడి
- 2011 జట్టులో లేని లోటును తీర్చుకోవాలని సూచన
- కెప్టెన్సీ విషయం బీసీసీఐ, సెలెక్టర్ల ఇష్టమని వ్యాఖ్య
- రోహిత్‌లో ఇంకా పట్టుదల, సాధించాలన్న తపన ఉన్నాయని స్పష్టీకరణ



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ వన్డే భవిష్యత్తుపై ఊహాగానాలు వెల్లువెత్తుతున్న వేళ, అతని చిన్ననాటి కోచ్ దినేశ్ లాడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 2027లో జరిగే వన్డే ప్రపంచకప్‌లో రోహిత్ కచ్చితంగా ఆడాలని, ఆ మెగా ట్రోఫీని గెలవాలన్నది అతని చిరకాల స్వప్నమని ఆయన అన్నారు.

ఇటీవల ఒక వార్తా సంస్థతో మాట్లాడుతూ దినేశ్ లాడ్ ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. "2027 వన్డే ప్రపంచకప్‌లో రోహిత్ శర్మ తప్పకుండా ఆడాలి. ఆ ట్రోఫీని గెలవడం ఎప్పటినుంచో అతని కల. దురదృష్టవశాత్తు 2011లో ప్రపంచకప్ గెలిచిన జట్టులో అతనికి చోటు దక్కలేదు" అని లాడ్ గుర్తుచేశారు. ఆ లోటును భర్తీ చేసుకునేందుకు రోహిత్‌కు మరో అవకాశం ఇవ్వాలని ఆయన సూచించారు.

గత ఏడాది టీ20 ప్రపంచకప్ గెలిచిన తర్వాత ఆ ఫార్మాట్‌కు, ఈ ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీ విజయం అనంతరం టెస్టు క్రికెట్‌కు రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం 38 ఏళ్ల వయసులో ఉన్న రోహిత్, వన్డేలకు కూడా వీడ్కోలు పలుకుతాడనే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో దినేశ్ లాడ్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.జట్టుకు ఎవరు నాయకత్వం వహించాలనేది బీసీసీఐ, సెలెక్టర్లు నిర్ణయిస్తారని, అయితే ఒక ఆటగాడిగా రోహిత్ సేవలు జట్టుకు ఇంకా అవసరమని లాడ్ స్పష్టం చేశారు. "అతను జట్టుకు కెప్టెన్‌గా ఉంటాడా? లేదా? అనేది బీసీసీఐ, సెలెక్టర్ల ఇష్టం. కానీ, అతనిలో ఇంకా పరుగులు చేయాలన్న ఆకలి, గెలవాలన్న పట్టుదల ఉన్నాయి. కాబట్టి 2027 ప్రపంచకప్ జట్టులో అతడు కచ్చితంగా ఉండాలి" అని ఆయన గట్టిగా చెప్పారు.

రోహిత్ శర్మ తన వన్డే కెరీర్‌లో ఇప్పటివరకు 273 మ్యాచ్‌లు ఆడి 48.76 సగటుతో 11,168 పరుగులు చేశాడు. ఇందులో 32 సెంచరీలు, 58 అర్ధసెంచరీలు ఉన్నాయి. వన్డే క్రికెట్‌లో మూడు డబుల్ సెంచరీలు సాధించిన ఏకైక ఆటగాడిగా రోహిత్ పేరిట అరుదైన రికార్డు ఉంది.

# జాన్ బట్లర్ మరణం.. తొలి మ్యాచ్‌లోనే డకౌట్ అయిన కొడుకు





**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్ స్టార్ క్రికెటర్ జోస్ బట్లర్ కష్టకాలాన్ని ఎదుర్కొంటున్నాడు. బట్లర్ తండ్రి వారం క్రితం మరణించారు. ఈ విషాదకర సంఘటన తర్వాత కన్నీళ్లను అణుచుకోని వారం తర్వాత హండ్రడ్ లీగ్ లో తన తొలి మ్యాచ్ లో ఆడిన బట్లర్ డకౌటయ్యాడు. ఆగస్టు 9 (శనివారం) ఓవల్ ఇన్విన్సిబుల్స్‌తో జరిగిన మ్యాచ్ లో మాంచెస్టర్ ఒరిజినల్స్ తరపున ఆడుతున్న బట్లర్ నాలుగు బంతులాడి గోల్డెన్ డక్ గా వెనుదిరిగాడు. జాసన్ బెహ్రెన్‌డార్ఫ్ బౌలింగ్ లో డ్రైవ్ చేయడానికి ప్రయత్నించిన బట్లర్ కు టైమింగ్ మిస్ కావడంతో డోనోవన్ ఫెర్రీరాకు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ కు చేరాడు. బట్లర్ తండ్రి వారం క్రితం మరణించడంతో మాంచెస్టర్ ఒరిజినల్స్ జట్టు మొత్తం అతనికి నల్లటి ఆర్మ్ బ్యాండ్ ధరించి నివాళులు అర్పించారు. మ్యాచ్ తర్వాత బట్లర్ తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ లో " రెస్ట్ ఇన్ పీస్ డాడ్.. థాంక్స్ ఫర్ ఎవ్రీ థింగ్". అని తన తండ్రికి నివాళులు అర్పించాడు. ఈ సీజన్ లో హండ్రెడ్ లీగ్ లో బట్లర్ కు ఇది తొలి మ్యాచ్. అంతకముందు తన తొలి మ్యాచ్ లోనూ బట్లర్ విఫలమయ్యాడు. సదరన్ బ్రేవ్స్‌తో జరిగిన మ్యాచ్ లో 18 బంతుల్లో 22 పరుగులు మాత్రమే చేశాడు. ఐపీఎల్ 2025 సీజన్ లో గుజరాత్ టైటాన్స్ తరఫున బట్లర్ అద్భుతంగా రాణించాడు. 163.03 స్ట్రైక్ రేట్‌తో 538 పరుగులు చేశాడు. వీటిలో ఐదు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఈ మ్యాచ్ విషయానికి వస్తే మాంచెస్టర్ ఒరిజినల్స్ పై ఓవల్ ఇన్విన్సిబుల్స్ 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన మాంచెస్టర్ ఒరిజినల్స్ నిర్ణీత 100 బంతుల్లో 128 పరుగులకు ఆలౌట్ అయింది. కెప్టెన్ ఫిల్ సాల్ట్ 41 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచాడు. రషీద్ ఖాన్ మూడు వికెట్లు తీసుకొని ప్రత్యర్థి జట్టును కట్టడి చేశాడు. అనంతరం లక్ష్య ఛేదనలో ఓవల్ ఇన్విన్సిబుల్స్ 57 బంతుల్లోనే వికెట్ నష్టానికి 129 పరుగులు చేసి గెలిచింది. ఓపెనర్లు విల్ జాక్స్ (61), టవాండా ముయేయే (59) మెరుపు హాఫ్ సెంచరీలు చేశారు.

# పోలీస్ స్టేషన్‌లో దయాల్‌పై కేసు.. ఆర్సీబీ పేసర్‌పై నిషేధం





**హైదరాబాద్ పెన్ పవర్:** రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫాస్ట్ బౌలర్ యష్ దయాల్ కు ఊహించని షాక్ తగిలింది. 27 ఏళ్ల ఈ ఉత్తర ప్రదేశ్ పేసర్ లోకల్ టోర్నీలో ఆడేందుకు గ్రీన్ సిగ్నల్ లభించలేదు. ఆగస్టు 17న యూపీ టీ20 లీగ్ మూడవ ఎడిషన్ ప్రారంభం కానుంది. ఈ టోర్నీ ఆడకుండా యష్ దయాల్ పై ఉత్తర ప్రదేశ్ క్రికెట్ బోర్డు అతనిపై నిషేధం విధించింది. %ఖూజూ% వర్గాల సమాచారం ప్రకారం, దయాల్ పై కేసు నమోదవడంతో అతను ఈ టోర్నీలో ఆడేందుకు అర్హత లభించలేదు. ఈ సంవత్సరం ఐపీఎల్ సీజన్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సిబి) టైటిల్ సాధించడంలో కీలక పాత్ర పోషించిన దయాల్ ను గోరఖ్‌పూర్ లయన్స్ జట్టు కొనుగోలు చేసింది. ఘజియాబాద్ కు చెందిన ఒక మహిళ తనపై లైంగిక దోపిడీకి పాల్పడుతున్నాడని.. ఐదు సంవత్సరాలుగా శారీరక సంబంధం కలిగి ఉన్నాడని ఆరోపించిన తర్వాత దయాల్ పై జూలై 6న %దీచీూ% సెక్షన్ 69 కింద పోలీసులు కేసు నమోదు చేశారు. జూన్ 21, 2025న ఆమె ముఖ్యమంత్రి ఆన్‌లైన్ ఫిర్యాదుల పోర్టల్ (%×+=ూ%) ద్వారా ఈ ఆర్సీబీ పేసర్ పై ఫిర్యాదు చేసింది. ఎఫ్ఐఆర్ దాఖలు చేసిన తర్వాత, దయాల్ తన అరెస్టును నిలిపివేయాలని కోరుతూ అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించాడు. తన రిట్ పిటిషన్‌లో, వివాహం సాకుతో ఆ మహిళతో ఎటువంటి శారీరక సంబంధం ఏర్పరచుకోలేదని దయాల్ తన రిట్ పిటిషన్‌లో పేర్కొన్నాడు. యష్ దయాల్ ను రూ.7 లక్షలకు గోరఖ్‌పూర్ లయన్స్ ఒప్పందం కుదుర్చుకుంది. దయాల్ ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్, ఆర్‌సీబీ జట్ల తరపున ఆడాడు. 43 మ్యాచ్‌ల్లో 41 వికెట్లను పడగొట్టాడు. 2022లో హార్దిక్ పాండ్యా కెప్టెన్సీలో టైటిల్ గెలిచిన జట్టులో సభ్యుడు. ఆ సీజన్‌లో తొమ్మిది మ్యాచ్‌ల్లో 11 వికెట్లు పడగొట్టాడు. 2023లో అతనికి చేదు జ్ఞాపకం మిగిలింది. దయాల్ బౌలింగ్ లో కేకేఆర్ బ్యాటర్ రింకు సింగ్ వరుసగా ఐదు సిక్సర్లు బాదడంతో అతనికి కష్టకాలం మొదలయింది. అయితే 2024 లో రాయల్ ఛాలెంజర్స్ జట్టులో చేరిన దయాల్ నిలకడగా రాణించి ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నాడు.



తెల్లగా అందంగా కనిపిస్తున్న సోనమ్ కపూర్!

# టోన్డ్ అందాలతో గుబులు పుట్టించిన మలైకా

మలైకా అరోరా పరిచయం అవసరం లేదు. పవన్ కల్యాణ్ గబ్బర్ సింగ్ లో %-%కెవ్వు కేక%-% సాంగ్ తో అలరించిన ఈ బ్యూటీ ఐటమ్ భామగా బాలీవుడ్ లోను ఫేమస్. ముఖ్యంగా సల్మాన్ సోదరుడు ఆర్బాజ్ ఖాన్ నుంచి విడిపోయాక యువహీరో అర్జున్ కపూర్ తో ప్రేమాయణం సాగించిన మలైకా నిరంతరం వార్తల్లో నిలిచింది. ప్రస్తుతం అర్జున్ నుంచి బ్రేకప్ అయిన మలైకా ఒంటరిగా ఉంది. ఇటీవల పూర్తిగా తన కెరీర్ పైనే ఫోకస్ చేసింది. కొద్దిరోజుల క్రితం కుమారుడు అర్హాన్ ఖాన్ తో కలిసి విదేశీ విహార యాత్ర నుంచి ఫోటోలు, వీడియోలను షేర్ చేసింది మలైకా. ఈ యాత్రలోను మలైకా ఎక్కడా తగ్గలేదు. వరుసగా బికినీ ఫోటోలను షేర్ చేసి ఆశ్చర్యపరిచింది. మలైకా బీచ్ షికార్లు ఎల్లపుడూ చర్చగా మారుతున్నాయి.

తాజాగా ముంబైలో గౌరవ్ గుప్తా బ్రైడల్ కాంటూర్ కలెక్షన్ లాంచ్ ఈవెంట్‌లో మలైకా అరోరా గుబులు రేపే రూపంతో కవ్వించింది. ఏజ్ లెస్ బ్యూటీకి 50 వయసు అంటే నమ్మశక్యం కాదు. వైట్ హాఫ్ షోల్డర్ కటౌట్ గౌన్ లో మలైకా దివ్యమైన రూపం యువహృదయాలను కదిలించింది. ముఖ్యంగా మలైకా టోన్డ్ దేహశిరులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వేదిక ఏదైనా కచ్చితంగా మలైకా ఆ వేదికకు కేంద్రక ఆకర్షణగా మారుతోంది. ఇప్పుడు కూడా తన దివ్యమైన రూపంతో మతులు చెడగొట్టింది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది. కెరీర్ మ్యాటర్ కి వస్తే..మలైకా అరోరా ఇటీవల బుల్లితెరపై రియాలిటీ షోల జడ్జిగా కొనసాగుతోంది. ముఖ్యంగా డ్యాన్స్ రియాలిటీ షోల జడ్జిగా బాగానే ఆర్జిస్తోంది. మరోవైపు ముంబైలో ఫ్యాషన్ ఈవెంట్లలోను మలైకా షో స్టాపర్ గా నిలుస్తోంది. సెలబ్రిటీ ఈవెంట్లు, ఫంక్షన్లలో మలైకా స్టన్నర్ గా నిలుస్తోంది.





అను ఇమ్మాన్యుయేల్ ఒక ప్రత్యేకమైన శైలిని తీసుకువస్తుంది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com